ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం




ప్రకటనలకు ( అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ సిఎం

తిరుమల,డిసెంబరు 30: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలను సందర్శించారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీవారిని రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవాలయ అధికారులు రేవంత్ కుటుంబసభ్యులకు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న రేవంత్ కుటుంబం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భార్య, బిడ్డా అల్లుడు, మనవడితో కలసి ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నరు. అనంతరం వారికి పూజారులు శ్రీనివాసుడి తీర్థప్రసాదాలు అందజేశారు. మరోవైపు సాధారణ భక్తులు తిరుమలకు పోటెత్తారు. ఏకాదశి సందర్భంగా ద్వార దర్శనం కోసం భారీగా తిరుమలకు చేరుకున్నారు. తండోపతండాలుగా వస్తున్న భక్తులతో తిరుమల ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

WEDNUSDAY 31ST DECMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 271 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 31 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 271 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు

- క్రైమ్ రేటును బాగా తగ్గించగలిగాం
- పంచాయితీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాం
- ఫ్యూచర్ సిటీలో సమర్థంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ
- మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా సజావుగా నిర్వహించగలిగాం
- మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం
- 2025 వార్షిక నివేదిక విడుదల చేసిన డిజిపి శివధర్ రెడ్డి



హైదరాబాద్,డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇటీవలి మూడు విడతల్లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కూడా శాంతి భద్రతలు కాపాడి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూశామని డీజీపీ అన్నారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించడం లో పోలీసులు సమర్థంగా పనిచేశారని అన్నారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తా, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా శిఖా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33శాతం క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ

➢ మిగతా 2వ పేజిలో..



# బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

- కంచె వేయకుండా మోకాలడ్డిన బెంగాల్ సిఎం
- ఘాటు విమర్శలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్ షా

కోల్‌కతా,డిసెంబర్30 (అక్షరం న్యూస్)

భారత్ బంగ్లా సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి మమతా సర్కార్ అడ్డం పడుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేక పోతోందని ఆరోపించారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బెంగాల్‌కు సంబంధించిన సమస్య

➢ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణలో పెరిగిన చలితీవ్రత

## హైదరాబాద్‌ను వణికిస్తున్న చలి

హైదరాబాద్,డిసెంబరు 30 (అక్షరం న్యూస్)

: హైదరాబా సహా తెలంగాణలోని పలు జిల్లాలు చలితో వణికి పోతున్నాయి. రోజురోజుకు కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో చలి తీవ్రత పెరుగుతోంది. సూరీడు కూడా చల్లగానే ఉంటున్నాడు. మంగళవారం తీవ్రమైన చలిగాలులు అల్లాడించాయి. వరుసగాగత కొన్నిరోజులుగా చలి తీవ్రత కనిపిస్తూనే ఉంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. నగరంలోని శేరి లింగంపల్లిలోని హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రాంతం, ఉత్తర తెలంగాణలోని కొమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రాష్ట్రంలోని అత్యంత శీతల ప్రాంతాలుగా నిలిచాయి. శేరి లింగంపల్లిలోని హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రాంతంలో అత్యల్ప ఉష్ణోగ్రత 8.8 డిగ్రీల సెంటీగ్రేడ్‌గా నమోదైంది. నగరంలోని పలు ఇతర ప్రాంతాల

➢ మిగతా 2వ పేజిలో..





# తెలంగాణ అసెంబ్లీ బిఆర్ఎస్ లీడర్ల నియామకం

- డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితా, తలసాని
- బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, శ్రీనివాస్ రెడ్డి
- ప్రకటన విడుదల చేసిన అగ్రనేత కెసిఆర్

హైదరాబాద్,డిసెంబరు 30 తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ అధికార నాయకత్వంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గులాబీ పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య నాయకులను డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లుగా ప్రకటించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను ప్రకటించారు. వీరు అసెంబ్లీలో పార్టీ ప్రతినిధుల సహకారం, సభలో పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు.అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించనున్నారు. శాసనమండలిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, సభ్యులను సభలో సక్రమంగా వ్యవహరించేలా చూసుకోవడం వీరి బాధ్యతగా నిర్ణయించారు. పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ వ్యవహరిస్తారు. విప్ బాధ్యతలు సభలో సభ్యుల హాజరు, అధికార పార్టీ నేతల ప్రతిస్పందనలను సమీక్షించడం, పార్టీ విధానాలను అమలు చేయడం వంటి కీలక అంశాలను కవర్ చేయనున్నారు. కేసీఆర్ తన అసెంబ్లీ నాయకత్వానికి మద్దతుగా మధుసూదనాచారిని బీఆర్ఎస్ ఎ÷-లోర్ లీడర్‌గా కొనసాగించారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తొలి ప్రతినిధిగా మధుసూదనాచారిని కొనసాగించడం ద్వారా పార్టీ తీసుకునే ముఖ్యమైన నిర్ణయాల అమల్లో కీలకంగా మారనుంది. కేసీఆర్ ప్రకటన బీఆర్ఎస్‌లో సభ్యుల కృషిని ప్రోత్సహించడమే కాకుండా, అసెంబ్లీలో పార్టీ స్థిరత్వాన్ని సుస్థిరంగా ఉంచడానికి

➢ మిగతా 2వ పేజిలో..

# ప్రియాంక తనయుడు రెహాన్ా నిశ్చితార్థం

### జాతీయ మీడియాలో కథనాలు

న్యూఢిల్లీ,డిసెంబరు 30 (అక్షరం న్యూస్) కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ, పారిశ్రామికవేత్త రాబర్ట్ వాద్రా కుమారుడు రేహాన్ వాద్రా త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఆయన ఎంగేజ్‌మెంట్ జరిగినట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తన స్నేహితురాలు అవీవా బేగ్‌తో రేహాన్ నిశ్చితార్థం జరిగినట్లు సమాచారం. రెండు రోజుల క్రితం వీరిద్దరూ దిగిన ఫొటోను అవీవా తన ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకున్నారు. తర్వాత అదే ఫొటోను 'హైలైట్స్' సెక్షన్‌లో ఉంచారు. దీంతో వీరి ఎంగేజ్‌మెంట్ వార్తలకు ఇది మరింత బలం చేకూర్చినట్లయ్యింది. రేహాన్-అవీవా ఏడేళ్లుగా స్నేహితులు. ఇటీవల అవీవా ముందు రేహాన్ పెళ్లి ప్రతిపాదన తీసుకురాగా.. దానికి ఆమె ఆమోదించినట్లు సమాచారం. వీరి ప్రేమ బంధాన్ని ఇరు కుటుంబాలు అంగీకరించి నిశ్చితార్థం జరిపించినట్లు మీడియా కథనాలు

➢ మిగతా 2వ పేజిలో..

# విజయవాడ రహదారిపై కన్నేయండి

- సంక్రాంతి ర ద్దీ లేకుండా ప్లాన్ చేయండి
- అధికారులకు మంత్రి కోమటిరెడ్డి సూచన



హైదరాబాద్,డిసెంబర్30 (అక్షరం న్యూస్)

సంక్రాంతి నేపథ్యంలో జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఏటా సంక్రాంతి ముందు ఈ రహదారిపై వాహనాల రద్దీ వల్ల ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ మేరకుచేపట్టాల్సిన చర్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను

➢ మిగతా 2వ పేజిలో..

# బెంగాల్లో భూమి ఇవ్వడం వల్లనే ప్రాజెక్టులు వచ్చాయి

### అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ మమతా బెనర్జీ



కోల్‌కతా,డిసెంబర్30 (అక్షరం న్యూస్)

బెంగాల్‌పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతుండడంతో బెంగాల్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌లు విస్తరిస్తున్నాయని అమిత్ షా అన్నారని మమత పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఇక్కడ ఉంటే పహల్గాం, దిల్లీలో ఉగ్రదాడులు చేసింది ఎవరని ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం స్థలం ఇవ్వకపోవడం వల్లే సరిహద్దుల్లో కంచె నిర్మించలేకపోతున్నామని అమిత్ షా చేసిన వ్యాఖ్యలను మమత ఖండించారు. పెట్రాపోల్, చంగ్రబంధ సరిహద్దుల్లో

➢ మిగతా 2వ పేజిలో..

# నేడు అయోధ్యకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్

**ద్వాదశి ఉత్సవాల్లో పాల్గొననున్న కేంద్రమంత్రి**

న్యూఢిల్లీ,డిసెంబరు 30 కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారంనాడు అయోధ్య లో పర్యటించనున్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ప్రాణప్రతిష్ట ద్వాదశి ఉత్సవాల్లో ఆయన పాల్గొంటారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాజ్‌నాథ్ సింగ్ షేర్ చేశారు. ఈనెల 31న తాను అయోధ్యలో ఉంటానని, శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్రను దర్శించి, ప్రాణప్రతిష్ట ద్వాదశి ఉత్సవాల్లో పాల్గొంటానని తెలిపారు. ఈనెల 31న ప్రాణప్రతిష్ట ద్వాదశి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇటీవల ప్రకటించారు. ఈ ఉత్సవాలకు రాజ్‌నాథ్ సింగ్‌ను ఆహ్వానించామని, ఆయన తన సమ్మతి తెలియజేశారని చెప్పారు. రక్షణ మంత్రి హాజరైతే సీఎం కూడా వచ్చే అవకాశం ఉందని చెప్పారు. కాగా, ప్రాణ్ ప్రతిష్ట ద్వాదశి ఉత్సవాల్లో రెండోరోజు శ్రీరామ జన్మభూమి మందిర్‌లో యజ్ఞాలు నిర్వహించనున్నారు. తత్వ కలశ్, తత్వ హోమం, మన్యు సూక్త హోమం, రామ్ తారక మంత్ర హోమం నిర్వహిస్తారు. సాయంత్రం పల్లకి ఊరేగింపు నిర్వహిస్తారు. విశ్వప్రసన్న తీర్థ జీ మహరాజ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. గత నెలలో శ్రీరామ జన్మభూమి ఆలయ శిఖరంపై ధర్మధ్వజాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించారు.

# బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

➢ మొదటి పేజి తరువాయి

మాత్రమే కాదని.. మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అన్నారు. వీటివల్ల మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమి కొడతామని హామీ ఇచ్చారు. హింసాత్మక రాజకీయాలను సృష్టించడంలో వామపక్షాలను టీఎంసీ అధిగమించిందని అమిత్‌షా న్నారు. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలాయని..ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు కూడా ఇక్కడి ప్రజలకు అందకుండా టీఎంసీ పార్టీ అడ్డుపడుతోందని ఆరోపించారు. ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే భాజపాను గెలిపించాలని ప్రజలను కోరారు. తాము అధికారంలోకి వస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉద్యోగాలు కల్పిస్తామని..రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రియాంక తనయుడు రెహానా నిశ్చితార్థం

➢ మొదటి పేజి తరువాయి

వెల్లడించాయి. అయితే దీనిపై గాంధీ, వాద్రా కుటుంబాల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అవీవా కుటుంబసభ్యులు దిల్లీకి చెందినవారని, వాద్రా కుటుంబంతో వీరికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని సమాచారం. రేహాన్ వాద్రా విజువల్ ఆర్టిస్ట్. వైల్డ్‌లైఫ్, స్ట్రీట్, కమర్షియల్ ఫొటోగ్రఫీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 2021లో దిల్లీలోని బికనేర్ హౌస్‌లో 'డార్క్ పర్సెప్షన్' పేరుతో తన తొలి ఎగ్జిబిషన్ నిర్వహించారు. అవీవా కూడా ఫొటోగ్రాఫర్. ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ నుంచి జర్నలిజం అండ్ కమ్యూనికేషన్స్ పూర్తి చేశారు. ఓ ఫొటోగ్రఫిక్ స్టూడియో, ప్రొడక్షన్ కంపెనీకి సహ వ్యవస్థాపకురాలిగా వ్యవహరిస్తున్నారు.

# విజయవాడ రహదారిపై కన్నేయండి

➢ మొదటి పేజి తరువాయి

ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈ అంశంపై దృష్టి పెట్టారని చెప్పారు. హైదరాబాద్–విజయవాడ హైవేపై జనవరి 8 నుంచి వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోజుకు సుమారు లక్ష వాహనాలు ఆ మార్గంలో వెళ్తాయి. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. బుధవారం తూప్రాన్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తా. ప్రధానంగా ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో వేలాది వాహనాల రద్దీ ఏర్పడుతుంది. ఈ ప్రాంతాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ ట్రాఫిక్‌జామ్ కావడానికి వీల్లేదు. పండగ రద్దీ ఉన్నన్ని రోజులూ రోడ్లు మూసేయొద్దు. భారీ యంత్రాలతో పనులు చేపట్టవద్దు. అత్యవసరమైనవి అయితే ట్రాఫిక్ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో మాత్రమే చేయాలి. రోడ్లపై మట్టి, నిర్మాణ సామగ్రి, యంత్రాలను పూర్తిగా తొలగించాలి. రోడ్డు పనులు జరుగుతున్న ప్రతి చోటా పగలు, రాత్రి స్పష్టంగా కనిపించేలా ట్రాఫిక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. హై–విజిబిలిటీ కోన్లు, బారికేడ్లు ఏర్పాటు చేసి పనులు జరిగే ప్రాంతం, ట్రాఫిక్ వెళ్లే దారి స్పష్టంగా చూపాలి. ఎక్కడా ట్రాఫిక్‌కు అయోమయం కలిగించేలా ఏర్పాట్లు ఉండకూడదు. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లు, టోల్ ప్లాజాలు, కీలక ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలి. ట్రాఫిక్ మళ్లింపులు, నియంత్రణ అంశాల్లో స్థానిక ట్రాఫిక్ పోలీసులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. అన్ని సంబంధిత శాఖలు పోలీసుల సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలి. అన్ని రహదారి ఘటనలను ప్రత్యేక ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షించాలి. టోల్ ఎ÷–లాజాల వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా అదనపు బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

# బెంగాల్లో భూమి ఇవ్వడం వల్లనే ప్రాజెక్టులు వచ్చాయి

➢ మొదటి పేజి తరువాయి

ఇప్పటికే తమ ప్రభుత్వం భూమిని ఇచ్చిందన్నారు. తాము స్థలాన్ని ఇవ్వడం వల్లే రాష్ట్రంలో అన్ని రైల్వే ప్రాజెక్టులు వచ్చాయన్నారు. భాజపా నేతలు చెప్పే అబద్ధపు మాటలను బెంగాల్ ప్రజలు నమ్మరన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కేంద్రం 'ఎస్ఐఆర్' పేరుతో కుట్ర పన్నుతోందని వ్యాఖ్యానించారు. సర్ ప్రక్రియను ఇంత హడావిడిగా చేయడం కుట్ర కాదా అని అన్నారు.

# తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు

➢ మొదటి పేజి తరువాయి

పేర్కొన్నారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు.

తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొనవద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్టాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 ? పెరిగాయని.. అలాగే మహిళలపై దాడులు కేసులు 2.90 ? పెరిగాయని అన్నారు. 248 మంది మహిళల హత్యలకు గురయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13? తగ్గిందని, కిడ్నాప్‌లు 10? , వేధింపులు కేసులు 9? తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23? రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు డిజిపి తెలిపారు.

## బంగ్లాదేశ్‌లో ఆగని దాడులు

**మరో హిందువు దారుణ హత్య**

ఢాకా,డిసెంబర్30 బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలు కొనసాగుతున్నాయి. వరుసగా హిందువులే లక్ష్యంగా అక్కడి ముష్కర మూకలు కాల్పులకు తెగిస్తున్నాయి. దీపూచంద్ర దాస్, అమృత్ మండల్ అనే హిందూ యువకుల హత్యోదంతాలు మరవక ముందే మరో హిందువు హత్యకు గురయ్యాడు. మయమన్‌సింగ్ జిల్లాలోని ఒక కర్మాగారంలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న బజేంద్ర బిశ్వాస్ (42)ను అతడి సహోద్యోగి కాల్చి చంపినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. సోమవారం సాయంత్రం 6.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే తాము ఇద్దరం ఫ్యాక్టరీ బారక్‌లో సరదాగా మాట్లాడుకుంటున్న సమయంలో భద్రత కోసం ఉపయోగించే తుపాకీని బిశ్వాస్ వైపు గురిపెట్టానని..అనుకోకుండా చేయి ట్రిగర్‌కు తాకడంతో తుపాకీ పేలి, బుల్లెట్ అతడికి తగిలిందని నోమన్ మియా పేర్కొన్నాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అతడు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు తెలిపాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నోమన్ మియాను అరెస్టు చేశారు. బిశ్వాస్ మృతికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతోన్న అల్లర్లలో 25 ఏళ్ల దీపూ చంద్ర దాస్‌పై అల్లరిమూకలు దాడి చేసి హత్య చేశాయి. అది మరవకముందే ఇటీవల మరో హిందూ యువకుడిని రాజ్‌బరి జిల్లా పంగ్షా సర్కిల్‌లో గ్రామస్థులు కొట్టి చంపారు. తాజాగా మరో హత్య జరగడంతో ఆ దేశంలో హిందువుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

## తిరుమలలో కొనసాగుతున్న దర్శనాలు

- **ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి ఛైర్మన్**

తిరుమల,డిసెంబరు 30 : తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు పరిశీలించారు. శ్రీవారి ఆలయం వద్ద భక్తులతో మమేకమై తితిదే కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై ఆరా తీశారు. వైకుంఠ ద్వార దర్శనం పూర్తి చేసుకొని ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులతో మాట్లాడారు. దర్శన ఏర్పాట్లు ఎలా ఉన్నాయని అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా శ్రీవారి దర్శనం అద్భుతంగా జరిగిందని పలువురు భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. క్యూలైన్లలో తాగునీరు, పాలు, అన్నప్రసాదాలు నిరంతరాయంగా అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నాదనీరాజనం వేదికపై కళాకారుల నృత్య ప్రదర్శనలు, శ్రీ రంగనాథస్వామి ఆలయ సెట్టింగును ఛైర్మన్, బోర్డు సభ్యులు వీక్షించారు.

## గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్

- **రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను కొట్టేసిన ఏపీ హైకోర్టు**

అమరావతి,డిసెంబరు 30 ఆంధ్రప్రదేశ్ గ్రూప్–2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్ దక్కింది. గ్రూప్–2 రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. కాగా, 2023లో విడుదలైన గ్రూప్–2 నోటిఫికేషన్‌పై రిజర్వేషన్ల విధానాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ను పాటించాలని కోరుతూ అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. 2023లో విడుదలైన గ్రూప్–2 నోటిఫికేషన్‌ను రద్దు చేసి, పాత నోటిఫికేషన్‌కు బదులు కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని అభ్యర్థులు కోరారు. రిజర్వేషన్ల పాయింట్లను సవాల్ చేస్తూ, ప్రభుత్వ నిర్ణయాలు సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ విషయంపై విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, రిజర్వేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను తిరస్కరించింది.

## శ్రీశైలంలో ఏకాదశి దర్శనాలు

- **ప్రముఖుల రాక**
- **చెంచు గిరిజనులకు ప్రత్యేక దర్శనాలు అమలు**

శ్రీశైలం,డిసెంబరు 30 వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీశైలం మల్లన్నను దర్శించుకుంటున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం పాలకమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయ పాలకమండలి మరో కీలక నిర్ణయం తీసుకుంది. చెంచు గిరిజనులకు ఉచితంగా స్పర్శ దర్శనం అందించే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించింది. శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రమేశ్‌నాయుడు, ఈవో శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ప్రత్యేక దర్శనంలో భాగంగా సుమారు 100 మంది చెంచు గిరిజనులు మల్లికార్జునస్వామిని స్పర్శ దర్శనం చేసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా చెంచు గిరిజనులతో విడదీయరాని అనుబంధం ఉంది. శ్రీశైలం అరణ్య ప్రాంతంలో నివసించే చెంచులు ఆదికాలం నుంచి ఈ క్షేత్రానికి సంరక్షకులుగా, సేవకులుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. వారి సంప్రదాయాలు, ఆచారాలకు గౌరవంగా ఆలయ పాలక మండలి ఈ నిర్ణయం తీసుకోవడం భక్తుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది.

# తెలంగాణలో పెరిగిన చలితీవ్రత

➢ మొదటి పేజి తరువాయి


ఉష్ణోగ్రతలు కూడా సింగిల్ డిజిట్ మార్కుకు దగ్గరగా ఉన్నాయి. రాజేంద్రనగర్‌లో 10 డిగ్రీలు, మౌలాలిలో 10.2 డిగ్రీలు, గచ్చిబౌలిలో 10.9 డిగ్రీలు, అల్వాల్, కుత్బుల్లాపూర్‌లలో 11 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెల్లవారుజామున పరిస్థితులు ఆఫీసులకు వెళ్లేవారికి, విద్యార్థులకు, వీధి వ్యాపారులకు అసౌకర్యంగా మారిపోయాయి డిసెంబర్ నెలలో చాలా రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3?4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. స్పష్టమైన ఆకాశం, ఉత్తర, ఈశాన్య గాలుల ప్రభావం, రాత్రిపూట రేడియేషన్ శీతలీకరణ కారణంగా చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉందని వాతావరణ పరిశీలకులు చెబుతున్నారు. హైదరాబాద్ వెలుపల, ఉత్తర, మధ్య తెలంగాణలో కూడా చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంది. కేబీ ఆసిఫాబాద్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రత (5.6 డిగ్రీల సెంటీగ్రేడ్) నమోదైంది.

## ఏప్రిల్ నెలాఖరులోగా నల్గొండ 'ఎక్స్' రోడ్స్

**ఓవైసీ జంక్షన్ కారిడార్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలి : కమిషనర్**

హైదరాబాద్,డిసెంబరు 30 ఏప్రిల్ నెలాఖరులోగా నల్గొండ 'ఎక్స్' రోడ్స్?ఓవైసీ జంక్షన్ కారిడార్ ను ప్రారంభానికి సిద్ధ చేయాలనీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దక్షిణ హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ సమస్యలను తగ్గించేందుకు చేపట్టిన నల్గొండ 'ఎక్స్' రోడ్స్ సైదాబాద్ ఐఎస్ సదన్ ఓవైసీ జంక్షన్ సమగ్ర అభివృద్ధి కారిడార్ పనుల పురోగతిని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మంగళవారం క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ఈ కారిడార్‌ను ట్రాఫిక్ అడ్డంకులు లేని కారిడార్గా అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 2,530 మీటర్ల పొడవు గల ప్రధాన్న÷÷–లఓల్గ÷వర్‌ను రూ.620 కోట్ల అంచనా వ్యయంతో విధానంలో నిర్మిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 80 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు కమిషనర్‌కు వివరించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా కమిషనర్, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ఏప్రిల్ నాటికి కారిడార్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీర్లు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు. ముఖ్యంగా సైదాబాద్ నుంచి ధోబీఘాట్ జంక్షన్ వరకు కీలక ప్రాంతంలో ట్రాఫిక్ డైవర్షన్‌కు అవసరమైన అనుమతులు తీసుకుని పనులు వేగంగా కొనసాగించాలని సూచించారు. కారిడార్ ప్రారంభానంతరం ట్రాఫిక్ సజావుగా సాగేందుకు, సర్వీస్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.క్షేత్ర పరిశీలనలో కమిషనర్ వెంట చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ బి. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ బిఆర్ఎస్ లీడర్ల నియామకం



➢ మొదటి పేజి తరువాయి

దోహదపడుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ మార్పుల ద్వారా సభలో సమన్వయంగా పనిచేయడం, విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లు అందరికీ మార్గదర్శకత్వం అందించడం ద్వారా బీఆర్ఎస్ తెలంగాణ అసెంబ్లీలో మరింత ప్రభావవంతంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. కేసీఆర్ ప్రకటించిన కొత్త నాయకత్వ నిర్మాణం బీఆర్ఎస్ శక్తిని మరింత పెంచుతూ, అసెంబ్లీలో పార్టీ స్థానాన్ని బలంగా వినిపించేందుకు దోహదపడనుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. బీఆర్ఎస్‌లో సభ్యుల కోసం సమర్థమైన నేతృత్వం, విధాన అమలు, సభలో సమన్వయం వంటి అంశాలు ఈ మార్పుల ద్వారా మరింత కీలకంగా మారుతాయని గులాబీ పార్టీ నేతలు చెప్పుకొచ్చారు.



## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర ప్రసాదం వితరణ..

- 5 వేల మందికి భక్తులకు ప్రసాదం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి 'వైకుంఠ ఏకాదశి' సందర్భంగా పట్టణంలోని బ్రిడ్జి పాయింట్ వద్ద పులిహోర ప్రసాదాన్ని దాదాపు 6వేల మందికి పంపిణీ చేయడం జరిగింది. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సూచన మేరకు ఆ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమం భక్తులకు సౌకర్యంగా ఉందని రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా"ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా"ఎస్.ఎల్.కాంతారావు. వై. సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, పి. దేశప్ప, డా"వి. కామేశ్వరరావు, ఆదినారాయణ, మారుతి సర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి భద్రత లేని వి.బి.జి రామ్ జి బిల్లు .. మాదినేని..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 /తల్లాడ (అక్షరం న్యూస్ )
తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీసులో నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన పార్టీ మండల కమిటీ శాఖ కార్యదర్శులు సమావేశం జరిగింది ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ గారు మాట్లాడుతూ యూపీఏ వన్ ప్రభుత్వంలో సిపిఎం అనేక పోరాటాల ఫలితంగా మంత్రి పదవులను సైతం వదులుకొని వ్యవసాయ కూలీలు పేద ప్రజలకు పని భద్రత కోసం 2006లో ఉపాధి హామీ చట్టం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వచ్చిందని నేటి బిజెపి ప్రభుత్వం అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన చట్టం ఫలాల్ని పేద ప్రజలకు అందకుండా దూరం చేసే దుర్మార్గ వైఖరిని అవలంబించి నిధులు తగ్గించుకుంటూ వచ్చి వ్యవసాయ కూలీలను కార్పొరేటర్లకు బానిసలుగా చేసే ఉద్దేశంతో వి బి జి రాంజీ బిల్లును తీసుకొచ్చిందని ఈ బిల్లును వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో పేద ప్రజలందరినీ సమీకరించి ఎర్రజెండా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేసి సాధించుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు పులి కృష్ణయ్య కళ్యాణ కృష్ణయ్య సేలం పకీరమ్మ సత్తెనపల్లి నరేష్ చల్లా నాగేశ్వరరావు ఆదోని జీవరత్నం కట్ట దర్గయ్య మేడి బిక్షం గండమాల ఆనందరావు కృష్ణయ్య పులి వెంకట నరసయ్య పారసాని వెంకటయ్య సోదా హనుమంతరావు ఆదూరి యాకోబు

## సి బ్లాక్ లోని ముండ్లపొదలు తొలగించండి

- ఓసిపి-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేసిన నాగపల్లి సర్పంచ్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 30 అక్షరం న్యూస్:
రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని సి బ్లాక్ లో గల ముండ్ల పొదలు బ్యాక్ వాటర్ స్మశాన వాటిక వద్ద ఉన్న పిచ్చి మొక్కల ను తొలగించాలని మంగళవారం ఓసిపి-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ జె రాజశేఖర్ కి వినతి పత్రం అందజేసి పలు సమస్యల గురించి వివరించిన నాగ పెల్లి సర్పంచ్ కొండవీన దివ్య సుధాకర్ యాదవ్.దానికి సానుకూలంగా స్పందించి త్వరలోనే ఎలాంటి ఇబ్బంది కలగకుండా నాగేపల్లి సి బ్లాక్ లో ఉన్న సమస్యలన్నీ కూడా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండవేన ప్రభాకర్ యాదవ్, గద్దల శంకర్, కాటా అనిల్, నక్క హర్షవర్ధన్, పోలు రమేష్, కన్నూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ3లో 72 శాతం ఉత్పత్తి

- డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన జి.యం.లు




రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 30 అక్షరం న్యూస్:
డిసెంబర్ నెలలో ఆర్జి 3 ఏరియా 72 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం స్థానిక రామగిరి అతిథి గృహం నందు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తెలియజేశారు.రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ డిసెంబర్ నెలలో ఆర్.జి-3 ఏరియాకు నిర్దేశించిన 6.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 4.34 లక్షల టన్నులు అనగా 72 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 60.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 32.59 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 54 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 5.20 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ డిసెంబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.27 లక్షల టన్నులు అనగా 40 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.07 లక్షల టన్నులు అనగా 110 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అలాగే డిపార్ట్మెంట్ ఓబి వెలికితీత లో ఓసి-1, 5.00 లక్షల క్యూబిక్ మీటర్ల లకు గాను 6.32 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 126 శాతం సాధించిందని, ఓసి-2 , 7.50 లక్షల క్యూబిక్ మీటర్ల లకు గాను 7.60 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 101 శాతం సాధించిందని అన్నారు.అలాగే అందరి సహకారంతో రెండున్నర సంవత్సరాలు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించానని, అందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి డిసెంబర్ నెలలోనిర్దేశించిన 1.65 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.18 లక్షల టన్నులు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. నూతన ప్యానల్ పనులను త్వరలో పూర్తి అవుతాయని, బాధ్యతాయుతంగా నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని, ఉద్యోగులు గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వి.వి.సుధాకర్ రెడ్డి,ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫాంటింగ్, జె.రాజశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్, ఐఈ డిజియం బి.టి.మురళి కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిపియం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ పి.రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి మరణంలోనూ మానవత్వాన్ని చాటిన జర్నలిస్టు సోదరులు...





జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
తండ్రిని కోల్పోయిన అపార దుఃఖాన్ని గుండెల్లో దాచుకుని కూడా జర్నలిస్టులైన మామిడి కుమారస్వామి, మామిడి సత్యనారాయణ సోదరులు మహత్తర మానవత్వానికి నిలువెత్తు ప్రతీకలుగా నిలిచారు. కన్నీళ్ల మధ్యనే కన్నుల వెలుగును పంచే సంకల్పంతో ముందుకు వచ్చిన వారు, సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తమ తండ్రి రాయలింగు(72) నేత్రాలను మంగళవారం దానం చేశారు. గోదావరిఖని శాలపల్లి లోని మృతుడి కుమారుడు మామిడి కుమారస్వామి నివాసంలో ఈ నేత్రదాన కార్యక్రమాన్ని సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు ద్వారా విజయవంతంగా నిర్వహించారు. వారి ఈ పవిత్ర నిర్ణయంతో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగు నిండనుంది. వ్యక్తిగత దుఃఖంలోనూ దానగుణం ఎలా ఉండాలో ఈ సోదరులు సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని పలువురు ప్రశంసించారు. ఇందుకు సహకరించిన మృతుని భార్య లక్ష్మీతోపాటు వారి కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సీనియర్ కార్యదర్శి, ఎంబీసీ మెంబర్ బాబర్ సలీం పాషా, ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ గడ్డం శ్యామ్ కుమార్, కోశాధికారి రాజ్ కుమార్, టీయూడబ్ల్యూజే జిల్లా ఎథిక్స్ కమిటీ కో కన్వీనర్ పందిళ్ళ శ్యామ్ సుందర్, సీనియర్ పాత్రికేయులు జక్కం సత్యనారాయణ, రామ్ శంకర్ దుబ్బుల శేఖర్, సాగర్, బైరం సతీష్, , డాక్టర్ సంపత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.రహీం, మాజీ కార్పొరేటర్లు వెంగల బాపు పద్మ, కృష్ణవేణి, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షుడు భూమళ్ళ చందర్, డివిజన్ ఇంచార్జీ ఈదునూరి రవి, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసు, పి సత్యనారాయణ విద్యాసాగర్ తోపాటుతదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన తహసిల్దార్ ని సన్మానించిన మాజీ ఎంపీపీ



కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 30/ అక్షరం న్యూస్:మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పుల్లూరి జగదీశ్వర్ రావు కు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన%శీ%దుకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజనవేన సదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తహసీల్దార్ జగదీశ్వర్ రావు పది నెలల్లోనే భూ సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల, రైతుల మన్ననలు పొందరన్నారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు అరెల్లి రమేష్, ఆకుల శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఉప సర్పంచ్ గోలి సుధాకర్,కాల్వశ్రీరాంపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోన్నాయిటెంకం శివ రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు, మాజీ ఎంపిటిసి జనగామ రవి, పింగిలి మల్ల రెడ్డి,తాండ్ర సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బేగంపేటను పరిసర గ్రామాలతో కలిపే పాత మార్గాల పునరుద్ధరణ చేయండి

- తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ ఉప సర్పంచ్



రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 30 అక్షరం న్యూస్:
రామగిరి మండలం బేగంపేట గ్రామాన్ని పరిసర గ్రామాలకు అనుసంధానించే పాత దారులను గుర్తించి, వాటిని బయటకు తీసి వినియోగంలోకి తీసుకురావాలని మంగళవారం బేగంపేట సర్పంచ్ మంతెన చంటి, ఉప సర్పంచ్ సందెల రేణుక కుమారస్వామి రామగిరి తహసిల్దార్ పల్నాది సుమన్ కి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.కాలక్రమేణా మూసుకుపోయిన ఈ పాత మార్గాల వల్ల గ్రామ ప్రజలు, రైతులు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తహసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మార్గాలు తిరిగి అందుబాటులోకి వస్తే వ్యవసాయ పనులు, అత్యవసర సేవలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ అంశంపై తాసిల్దార్ సుమన్ సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

- వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించం
- ఎస్సై వెంకటేష్



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 30/ అక్షరం న్యూస్:నూతన సంవత్సర వేడుకలను కాల్వ శ్రీరాంపూర్ మండలంలో శాంతి భద్రతలు భంగం కలగకుండా ఉండేందుకు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ మద్యం సేవించి వాహనం నడిపితే వాహనం సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానా మరియు కేసు నమోదు చేపడుతుందన్నారు. మండలంలోని పెగడపల్లి, కూనారం, మొట్లపల్లి క్రాస్ రోడ్, గంగారం ఎక్స్ రోడ్ , కాల్వ శ్రీరాంపూర్ గ్రామాలలో చెక్ పోస్ట్ పెట్టి స్పెషల్ టీమ్స్ తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించబడును ర్యాష్ డ్రైవింగ్ బైక్ రేసింగ్‌లు, అతివేగంగా వాహనాలు నడపడం, సైలెన్సర్లు తొలగించి శబ్దం చేయడం నిషేధమన్నారు బహిరంగంగా మద్యం సేవించడం రోడ్లు, పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమన్నారు.డీజే నిషేధం శబ్ద కాలుష్యం కలిగించే డీజేలు, అధిక శబ్దంతో మ్యూజిక్ సిస్టమ్‌లకు అనుమతి లేదన్నారు.అసభ్య ప్రవర్తన రహదారులపై గుంపులు గుంపులుగా చేరి ఇతరులకు అసౌకర్యం కలిగించడం, అసభ్యంగా ప్రవర్తించడం నేరం.అనుమతి లేని ర్యాలీలు వేడుకలు పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీలు, పార్టీల నిర్వహణకు వీలు లేదన్నారు.పబ్లిక్ ప్రాపర్టీకి నష్టం రోడ్ సైన్‌బోర్డులు, స్ట్రీట్ లై టు ల్ల త దిత ర ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే కేసులు నమోదు చేస్తారు.ఏదైనా ఈవెంట్, పార్టీ లేదా సమావేశం నిర్వహించాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు.సైబర్ భద్రత న్యూ ఇయర్ ఆఫర్ల పేరుతో వచ్చే ఫేక్ లింక్స్, కాల్స్‌కు స్పందించవద్దు. బ్యాంక్, ఓటీపీ వివరాలు ఎవరికీ ఇవ్వకండి.మైనర్లకు వాహనాలు ఇవ్వకండి. ఇలాంటి ఘటనల్లో తల్లిదండ్రులపై కూడా చర్యలు ఉంటాయన్నారు.హెల్మెట్, సీటుబెల్ట్ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని పోలీస్ తనిఖీలకు ప్రజలు సహకరించాలని తెలియజేశారు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు ప్రజ జీవనానికి భంగం కలిగించే విదంగా ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని.టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు జైలు శిక్ష విధించబడుతుందని ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామనిర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని న్యూ ఇయర్ వేడుకలలో నిషేధిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం విక్రయించరాదని. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడతామని.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు

# తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

- చట్టానికి లోబడి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ




పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 31 అక్షరం న్యూస్‌బీ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును ప్రమాదంలో పడవేయవద్దని ఆయన హెచ్చరించారు.డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10.00 గంటల నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసి, బైండ్‌ఓవర్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి విస్తృత స్థాయిలో పెట్రోలింగ్, వాహన తనిఖీలు, పికెట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అక్రమ సిట్టింగులు, బహిరంగ మద్యం సేవనం, మహిళలపై వేధింపులు వంటి ఘటనలను కఠినంగా అరికడతామని తెలిపారు.నూతన సంవత్సర వేడుకలను అర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలని సూచించారు.

సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. వేడుకల ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, భద్రతా సిబ్బంది నియామకం తప్పనిసరి అని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆర్కెస్ట్రాలు, డీజేలు, మైకుల వినియోగం, బాణసంచా పూర్తిగా నిషేధించబడినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వ అనుమతించిన సమయాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై వాహనాలు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రత్యేకంగా యువతపై కేసులు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాల కోసం వీసాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత మద్యం సేవించకుండా జాగ్రత్త వహించాలని, తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని సూచించారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ నూతన సంవత్సరాన్ని కుటుంబ సమేతంగా, సురక్షితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.మీకు కావాలంటే మరింత కుదించిన వెర్షన్, బాక్స్ న్యూస్, లేదా హెడ్‌లైన్‌ను మరింత ఆకర్షణీయంగా కూడా మార్చి ఇస్తాను.

# యూరియా సరఫరా గ్రామల వారిగా చేయాలి..

- యాప్ బుకింగ్ నిలుపుదల చేయాలి ..
- యూరియా బ్లాక్ మార్కెట్, అదనపు ఎరువులు అంట్టగటే పద్దతి ని నిరోధించాలి ..
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో
- రైతువేదిక వద్ద నిరసన ..
- మండల వ్యవసాయ అధికారి కి వినతి..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 /వైరా (అక్షరం న్యూస్)

వైరా:- యూరియా సరఫరా లో యాప్ బుకింగ్ నిలుపుదల చేసి గ్రామల వారిగా రైతులకు సరఫరా చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు . మంగళవారం వైరా రైతు వేదిక లో వ్యవసాయ శాఖ టెలికాన్ఫరెన్స్ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు యూరియా సరఫరా లో ఇబ్బందులు తొలింగిచాలని, రైతులకు అవసరమైన యూరియా కోరత లేకుండా సరఫరా చేయాలి

అని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులకు యూరియా సరఫరా లో యాప్ ఇబ్బందులు ను వివరించారు.




యాప్ సామాన్య రైతులు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం, ఫోన్ ఉన్న డౌన్ లోడ్ చేసుకునే పరిజ్ఞానం తక్కువ ఉండటం, సిగ్నల్స్ అందుబాటులో లేకపోవడం వలన రైతులు యాప్ ద్వారా యూరియా పొందలేకపోతున్నారని వివరించారు.

గత రెండు రోజుల నుంచి యాప్ బుకింగ్ ద్వారా సరఫరా ప్రచారం కావడంతో యాప్ డౌన్లోడ్ వినియోగంలోకి రాకపోవడం యూరియా విక్రయాలకు అవకాశం ఇవ్వడంతో రైతులకు అవసరం లేని ఎరువులు యూరియా కట్టాల తో పాటు బలవంతంగా అంట్టగటారు అని అన్నారు. బ్లాక్ మార్కెట్ లో విక్రయం అధిక ధరలకు రైతులు కొనుగోలు చేయడం జరుగుతుంది అని అన్నారు బ్లాక్ మార్కెటును అరికట్టి అవసరం లేని మందులు రైతులకు విక్రయం చేయకుండా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

వైరా మండలవ్యవసాయ శాఖ అధికారి మంజూఖాన్ మాట్లాడుతూ యూరియా సరఫరా లో రైతులు ఇబ్బందులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు కామినేని రవి, జాలాది గోపాలరావు, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, మాడపాటి రాజేష్, వేల్పుల రాములు, కొల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా కనపర్తి సంపత్‌రావు ఏకగ్రీవ ఎన్నిక



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 30 అక్షరం న్యూస్!

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌కే గార్డెన్స్‌లో పెద్దపల్లి మండల సర్పంచుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఫోరం అధ్యక్షులుగా రాంపల్లి గ్రామ సర్పంచ్ కనపర్తి సంపత్‌రావును సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఆయన ఎన్నికపై సర్పంచులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కనపర్తి సంపత్‌రావు మాట్లాడుతూ%”% గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ఫోరం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులను కలుపుకొని సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందు వేయించాలి సర్పంచ్ జిన్న రామచంద్రారెడ్డి



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/డిసెంబర్ 30/అక్షరం న్యూస్:

మేకలు గొర్రెలకు నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జిన్న రామచంద్రారెడ్డి పశు వైద్యాధికారి గందు సురేష్ అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి నట్టల నివారణకు మందుల పంపిణీలో భాగంగా మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో సోమవారం గొర్రెల మేకలకు పశువైద్య సిబ్బందితో గ్రామ సర్పంచ్ జిన్న రామచంద్రారెడ్డి పంపిణీ కార్యక్రమం చేపట్టారు సకాలంలో మందులు వేయడం వల్ల జీవాలు ఆరోగ్యం రైతులకు కష్టం కలగకుండా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ గందు సురేష్, స్థానిక సర్పంచ్ జిన్న రామచంద్రారెడ్డి ఉపసర్పంచ్ సంధ్య వేణు, సిబ్బంది చిలువేరు రమేష్, వార్డు సభ్యులు అల్లంల రాజు, అజయ్ కుమార్, అనూష,శిరీష,అశ్విని యాదవులు మల్లయ్య రాయ కొమురయ్య, రాజయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పెగడపల్లిలో నట్టల నివారణకు మందుల పంపిణీ చేసిన సర్పంచ్,ఉప సర్పంచ్



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 30/ అక్షరం న్యూస్:

మండలంలోని పెగడపల్లి గ్రామంలో మంగళవారం గొర్రెలు, మేకలకు పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఆరెల్లి రమేష్, ఉప సర్పంచ్ పత్తి శ్రీనివాస్ రెడ్డి జీవాలకు మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు జీవాలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వెటర్నరీ వైద్యుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు సకాలంలో మందులు వేయడం వల్ల జీవాలు ఆరోగ్యం మెరుగుపడి రైతులకు నష్టం కలగకుండా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి సురేష్, సిబ్బంది పాషా, గోపాలమిత్ర శ్రీను, రైతు తాత సదయ్య తదితరులు పాల్గొన్నారు

## కాల్వ శ్రీరాంపూర్ లో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 30/అక్షరం న్యూస్:

మండల కేంద్రంలోని రామాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు ఉదయాన్నే పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు మండల కేంద్రంలో పలు ఆలయాలు కిటకిటలాడాయి రామాలయంలో అర్చకులు క్రోవి దత్తాత్రేయ ప్రత్యక్ష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందజేశారు ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కటౌట్లు చూసి టికెట్లు ఇవ్వం.. గెలిచే 'గుర్రాల'కే బి-ఫామ్

- మంత్రి పొంగులేటి...
- రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ నేతలతో సన్నాహక సమావేశం..
- 32 వార్డుల్లోనూ కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కదలాలి..
- అభివృద్ధి మన బ్రాండ్.. ప్రచారమే మన ఆయుధం..
- వార్డుల వారీగా సమస్యల గుర్తింపు.. నిధుల మంజూరుకు మంత్రి హామీ...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

ఖమ్మం : రాబోయే మున్సిపల్ ఎన్నికల సమరానికి కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తమయ్యాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డులకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం మంగళవారం రాత్రి ఖమ్మంలోని ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

### ప్రజల్లో ఉండేవారికే ప్రాధాన్యం

మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై మంత్రి కీలక ప్రకటన చేశారు. "కటౌట్లు పెట్టినంత మాత్రాన టికెట్లు రావు. ఎవరు ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడుతారో, ఎవరికి క్షేత్రస్థాయిలో ప్రజల ఆశీస్సులు ఉంటాయో వారికే బి-ఫాం అందుతుంది. గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. నా సొంత రక్తసంబంధీకులైనా సరే.. ప్రజల మద్దతు ఉంటేనే టికెట్ వస్తుంది" అని స్పష్టం చేశారు. ఏదులాపురంలోని 32 వార్డుల్లోనూ విజయం సాధించడమే మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు.

### అభివృద్ధిని ఇంటింటికీ చేరవేయండి..

ప్రభుత్వం గడిచిన రెండేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించాలని మంత్రి సూచించారు. "ఏదులాపురం పరిధిలో ఒక్క ఉపాధి హామీ పథకంతోనే రూ. 100 కోట్ల నిధులు తెచ్చాం. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రతి ఇంటికీ మేలు చేశాయి. ఈ అభివృద్ధిని సోషల్ మీడియా ద్వారా, వ్యక్తిగత ప్రచారం ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. చేసిన పనిని చెప్పుకోవడంలో మనం వెనకబడకూడదు" అని పేర్కొన్నారు.

### వార్డుల వారిగా ప్రణాళిక..

ప్రతి వార్డులో పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న సమస్యలను (రోడ్ గ్యాప్‌లు, డ్రైనేజీలు, పైప్‌లైన్లు) గుర్తించి వెంటనే అధికారులకు జాబితా ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపే ఆ పనులన్నీ పూర్తి చేసేలా నిధులు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు. "ఇళ్ల స్థలాల విషయంలో పేదలకు అన్యాయం జరగకుండా నాయకులు పర్యవేక్షించాలి. ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యత నాది" అని హామీ ఇచ్చారు. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి, చావా శివరామకృష్ణ, బేబీ స్వర్ణకుమారి, దొబ్బల సౌజన్య, హరినాథ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అడవి మంటల నివారణపై అవగాహన కార్యక్రమం..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30

ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, గుబ్బగుర్తి, అంజనాపురం గ్రామాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవి మంటల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వేసవికాలంలో అడవుల్లో మంటలు చెలరేగడం వల్ల వృక్ష సంపద, వన్యప్రాణులు, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు.అడవుల్లో నిర్లక్ష్యంగా నిప్పు పెట్టడం, పశువుల మేత కోసం గడ్డి కాల్చడం, వంటల అనంతరం మంటలను పూర్తిగా ఆర్పకపోవడం వంటి కారణాల వల్ల అడవి మంటలు ఏర్పడుతున్నాయని వివరించారు. మంటలు కనిపించిన వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో గుబ్బగుర్తి అటవీ శాఖ సెక్షన్ స్టాఫ్ ఎఫ్ ఎస్ ఓ జి. ఉపేంద్రయ్య, ఎఫ్ బిఓలు విజయ, అయోధ్యమ్మ, ఖాజాబీ పాల్గొని ప్రజలకు అడవి మంటల నివారణపై అవగాహన కల్పించారు.అడవులను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే అడవి మంటలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా దార సురేష్ ఏకగ్రీవ ఎన్నిక



కరీంనగర్/ఇల్లందకుంట/డిసెంబర్ 30/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట మండలంలోని 18 గ్రామ పంచాయతీ సర్పంచులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ దార సురేష్ ను సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీల సర్పంచులు పాల్గొనగా 10 గ్రామ పంచాయతీల సర్పంచులు మద్దతు తెలిపి నూతన సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవం చేసుకున్నారు. ఈ సందర్భంగా దారా సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఎన్నుకున్న సర్పంచ్లందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో నా వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం గౌరవ అధ్యక్షులుగా మర్రి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా, తోడేటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా, భూస అశోక్, రేణికుంట్ల శ్యామల కుమార్, కోశాధికారిగా, చింతం శ్రీలత, సభ్యులుగా రమణారెడ్డి, సంపత్, మాధవి లను ఎన్నుకున్నారు.

## ముక్కోటి వైభవం.. మండలం లో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -30(అక్షరం న్యూస్ )

రంగు రంగుల విద్యుత్ దీపాలు, పుష్పాల అలంకరణతో ఆలయాలు దేదీప్యమానంగా వెలిగిపోతూ ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి. పవిత్ర పర్వదినం కావడంతో భక్తులు తమ దైవాన్ని దర్శించుకునేందుకు వేకువజాము నుంచే దేవాలయాలు బా టపట్టారు. మంగళ వాయిద్యాల మధ్య తెరుచుకున్న ఉత్తర ద్వారం నుంచి ఆలయ ప్రవేశం కోసం భక్త జనం బారులు తీరారుపలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారుభక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

## నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

- డిసెంబర్ 31న స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ లు
- ఎస్ ఐ గణేష్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -30(అక్షరం న్యూస్ )

నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ ఒక పత్రిక ప్రకటన లో తెలిపారు.డిసెంబర్ 31 న అర్ధరాత్రి వరకు స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపడతామని వెల్లడించారు.డ్రంకెన్ డ్రైవ్‌పై ఎలాంటి ఉపేక్ష ఉండదని ఎస్ ఐ స్పష్టం చేశారు. పట్టుబడితే వాహనం సీజ్ చేయడమే కాకుండా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.. అర్ధరాత్రి వేళ కొత్త ఉత్సాహంలో రోడ్లపైకి వచ్చి బైక్ రేసింగ్‌లు, ర్యాష్ డ్రైవింగ్ లేదా అతివేగంతో వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రధాన కూడళ్ళ వద్ద కేక్ కట్ చేయడం, బైక్ ర్యాలీ నిర్వహించడం అనుమతి లేని పార్టీని ఏర్పాటు చేయడం, శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి చర్యలు చట్టరీత్యా నిషేధించబడ్డాయన్నారు ఈ నిషేధాలను ఉల్లంఘించిన వారిపై పోలీసు కఠిన చర్యలు తీసుకోవడమే పాటు చట్టపరమైన శిక్షలు విధించబడతాయని హెచ్చరించారునూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎస్సై గణేష్ పిలుపునిచ్చారు

## తిరుమలలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్న దొంత రమేష్

కరీంనగర్/హుజురాబాద్/ డిసెంబర్ 30 /అక్షరం న్యూస్:



ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం రోజున తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ టీపిసిసి ఎస్సీ సెల్ మాజీ కన్వీనర్ దొంత రమేష్ మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోఇటీవల జరుగుతన. రాజకీయ పరిణామాలను సీఎంకు, రమేష్ వివరించారు.అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి నీ కోరినట్లు తెలిపారు.వోడితల ప్రణవ్ నాయకత్వము లో కాంగ్రెస్ పార్టీ బలోపేతమైందనిరానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలు కైవసం చేసుకుంటామని తెలిపారు.

## అల వృద్ధాశ్రమంలో' లఘు చిత్రానికి మరో పురస్కారం

- రవి కిరణాలు ఆర్ట్స్ స్పెషల్ జ్యూరీ అవార్డ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక లఘు చిత్ర దర్శకుడు చంద్రపాల్ నటించి, దర్శకత్వం వహించిన 'అల వృద్ధాశ్రమంలో' లఘు చిత్రానికి మంచిర్యాల రవి కిరణాలు ఆర్ట్స్ వారు నిర్వహించిన బాపు, రమణ స్మారక పురస్కారాలలో స్పెషల్ జ్యూరీ అవార్డ్ ప్రకటించారు. ఆదివారం మంచిర్యాలలో నిర్వహించిన ప్రతిభ అవార్డులు-2026 కార్యక్రమంలో నిర్వాహకులు అతిథుల చేతుల మీదుగా చిత్ర దర్శకులు చంద్రపాల్ కు మెమెంటో, సర్టిఫికెట్ అందచేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొమ్మ కుమార్ యాదవ్, సీనియర్ దర్శకులు దామెర శంకర్, సంస్థ నిర్వాహకులు రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కరీంనగర్ నుండి 'అన్నదాత అలిగితే' ప్రథమ, నెల్లూరు నుండి 'చెట్టు-తల్లి' ద్వితీయ, పెద్దపల్లి నుండి 'స్వామి సత్యానంద లీలలు' తృతీయ బహుమతులు గెలుచుకున్నాయి. కాగా స్థానిక కళాకారులు మేజిక్ రాజా, చంద్రపాల్ ప్రధాన పాత్రధారులుగా హరి, పులియాల సతీష్ కుమార్, సోగాల వెంకటి నటించిన 'అల వృద్ధాశ్రమంలో' గతంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రదర్శించబడి పలువురు ప్రముఖుల ప్రశంసలందుకుంది. ఈ సందర్భంగా లఘు చిత్ర నిర్మాత, నటుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వంచించి, వారి ఆస్తులన్ని తీసుకొని, వారిని అనాథలను చేసి ఆశ్రమాలకు పంపిస్తున్న సందేశాత్మక కథాంశంతో తీసిన లఘు చిత్రం మరో పురస్కారాన్ని అందుకోవడం తమకు సంతోషాన్నివ్వడమేగాక, భవిష్యత్తులో సమాజహితమైన మరిన్ని లఘు చిత్రాలు నిర్మించాల్సిన బాధ్యత తమకుందని మరోసారి తట్టి చెప్పిందన్నారు. ఆ బాధ్యతను తప్పనిసరిగా స్వీకరిస్తూ మరిన్ని మంచి లఘు చిత్రాలు నిర్మిస్తామని తెలిపారు. 'అల వృద్ధాశ్రమంలో' లఘు చిత్ర నిర్మాణంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

## 96 కోట్ల 85 లక్షల రూపాయల సన్న రకం వడ్ల బోనస్ సోమ్ము రైతుల ఖాతాలలో జమ

- .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఈ ఏడాది అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు
- 333 కొనుగోలు కేంద్రాల ద్వారా 834 కోట్లతో, 3,49,118.400 క్వింటాళ్ళ దాన్యము కొనుగోలు పూర్తి




పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -30 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి జిల్లాలో సన్న రకం వడ్ల కు బోనస్ కింద ఇప్పటి వరకు 96 కోట్ల 85 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ - 2025-26 వరిధాన్యం కొనుగోళ్లలో బాగంగా పెద్దపల్లి జిల్లాలో 333 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, డిసెంబర్ 29.12.2025 నాటికి 272 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు పూర్తీ కావడం జరిగిందని తెలిపారు. మిగిలిన 43 కేంద్రాలలో ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తీ కావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ,ఇందులో బాగంగా, జిల్లాలో ఇప్పటివరకు 333 కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ ఆదేశాల క్రమము కనీస మద్దతు ధర చెల్లించి, రూపాయలు 834 కోట్లతో, 3,49,118.400 క్వింటాళ్ళ దాన్యము కొనుగోలు చేయడం జరిగింది అన్నారు.ఖరీఫ్-2024-25 లో బాగంగా ఈ తేది నాటికి జిల్లాలో 2,90,420.941 క్వింటాళ్ళ దాన్యమును కొనుగోలు చేయగా, ఈ ఏడాది అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేయడమైనది. ఈ కొనుగోలు చేసిన ధాన్యమును, కొనుగోలు కేంద్రాల నుండి ఎప్పటికప్పుడు రైస్ మిల్లర్లకు తరలించడం జరిగిందని తెలిపారు. నేటి వరకు ప్రభుత్వం ద్వారా, జిల్లాలో కనీస మద్దతు ధర రూపాయలు 822 కోట్ల నిధులను, సన్నరకము ధాన్యము కొనుగోళ్ల బోనస్ విషయమై ప్రభుత్వం ద్వారా 96 కోట్ల 85 లక్షల నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు.సి.ఎం.ఆర్ డెలివరి లో బాగంగా, ప్రభుత్వ నిబంధనల క్రమము ఖరీఫ్ - 2024-25 సీజన్ కి సంబంధించి 100% పూర్తి చేయడం జరిగింది, రబీ 2024-25 సంబంధించి నేటి వరకు 79% ప్రస్తుత ఖరీఫ్ - 2025-26 సీజన్ కి సంబంధించి కూడా సి.ఎం.ఆర్ డెలివరి ప్రారంబించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# జమ్మికుంట పట్టణంలోని బోగస్ ఓట్లను తొలగించాలి

- జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగే శ్రీకాంత్,
- అధికారులకు వినతి పత్రం అందచేత



కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 30/అక్షరం న్యూస్:
జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో, జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ లకు బోగస్ ఓట్లను తొలగించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీలోని వార్డులలో మున్సిపాలిటీకి సంబంధం లేని వ్యక్తులను కొందరు నాయకులు పనికట్టుకుని మరి ఆయా వార్డులలో ఇంటి నెంబర్లు వేసి దొంగ ఓట్లను అక్రమంగా నమోదు చేస్తున్నారన్నారు. అలాంటి అక్రమ ఓట్లు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, తక్షణమే సమగ్ర విచారణ జరిపి అక్రమంగా ఉన్న ఓట్లను వెంటనే తొలగించి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని ఈ దొంగ ఓట్ల (ఓటు చోరీ) విషయంలో అధికారులు చర్యలు తీసుకొని, దొంగ ఓట్లను గుర్తించి ఓటరు జాబితాను శుద్ధి చేయాలని తెలిపారు. అదే విధంగా, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలంతా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలోబీ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్యా నవీన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్, ప్రశాంత్ సన్నీ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు బండి పవన్, వార్డు సభ్యులు తాళ్లపెల్లి అంజి, అజ్జు నాయకులు జావిద్, పాతకాల ప్రవీణ్, యేబుషి అజయ్, ఇటుకల గణేష్, సూర్యతేజ రెడ్డి, సాయి తేజ, భగవాన్, అస్సాన్ తదితరులు పాల్గొన్నారు.




# నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల ఆంక్షలు

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - %వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి

కరీంనగర్/వీణవంక, డిసెంబర్ 30/అక్షరం న్యూస్:
నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వీణవంక మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని డిసెంబర్ 31 రాత్రి ప్రత్యేక ఆంక్షలు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు.

### ప్రధాన భద్రతా చర్యలు:

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు:
మండలం వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వాహనాలను తక్షణమే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

### డీజేలు - ధ్వని కాలుష్యంపై నిషేధం:

నూతన సంవత్సర వేడుకల్లో డీజేల వినియోగంపై పూర్తి



నిషేధం విధించినట్లు తెలిపారు. ధ్వని కాలుష్యానికి సంబంధించిన ఫిర్యాదులు అందితే బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఇబ్బందులు ఎదురైన వారు వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు.

### బాణాసంచా నిషేధం:

బహిరంగ ప్రదేశాల్లో బాణాసంచా పేల్చడం నిషిద్ధమని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### డ్రగ్స్ వినియోగంపై కఠిన చర్యలు:

డ్రగ్స్ వినియోగం, సరఫరా వంటి అక్రమాలకు పాల్పడితే జైలుశిక్ష తప్పదని స్పష్టం చేశారు.

### వీణవంక పోలీసుల విజ్ఞప్తి:

"నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలి గానీ, తమతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించకూడదు. మద్యం మత్తులో వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలు తీయవద్దు. పోలీసులకు సహకరించి, ప్రశాంతమైన వాతావరణంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకండి" అని ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

# కొత్తగూడెం ఏరియా పివికే-5 ఇంక్లైన్ లో గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి గేట్ మీటింగ్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 30/అక్షరం న్యూస్ -:
మంగళవారం ఉదయం పిసికే-5 ఇంక్లైన్ లో పిట్ కార్యదర్శి హుమాయూన్ అధ్యక్షణ గేట్ మీటింగ్ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎఐటియుసి లిప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌లి పాల్గొని మాట్లాడుతూ సంస్థకు నూతన బొగ్గు బ్లాకులు తీసుకొచ్చి సింగరేణి మనుగడను కాపాడాలని అన్నారు,కార్మికులకు సొంత ఇంటి పథకం అమలుచేసి ప్రతి కార్మికుడికి 30లక్షలు వడ్డీలేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు,యాజమాన్యం మెడికల్ బోర్డు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డాయి, అదేవిధంగా సంస్థ ప్రవేట్ పరం కాకుండా కాపాడుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు,మరియు కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సమ్మెకు సైతం వెనకడబోమని స్పష్టం చేశారు, క్వాలిటీ బొగ్గు వచ్చే పీకే ఓసీ డీప్సైడ్ బ్లాక్ ను వేలంలో పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు,కార్మికుల మారుపేర్ల సమస్య పరిష్కరించాలని,సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పై నిన్న జరిగిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఎఐటియుసి లిగౌరవ అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావులి కార్మికుల సమస్యల పరిష్కారానికై మాట్లాడారని అన్నారు,సింగరేణి స్థితిగతులు, కార్మికుల సమస్యలపై ఎప్పుడూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమం లో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య, నాయకులు ఎస్ నాగేశ్వరరావు, కమల్, సాయి పవన్, భుక్య రమేష్,రామచందర్, క్రాంతి, రమణ, ఆకుల శ్రీనివాస్, సుమన్, మదనయ్య, ఇరప కృష్ణ,ధర్మ,శేషయ్య, దేవసింగ్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరపాలక సంస్థలో పారిశుద్ధ్యం పై తొమ్మిది రోజులపాటు స్పెషల్ డ్రైవ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
జనవరి 2 నుండి 11 వరకు నగరంలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ తెలిపారు . ఈ మేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం అధికారులు , సిబ్బందితో సన్నాహక సమావేశం నిర్వహించారు . ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి ఆదేశాల మేరకు ఈ సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో అదనపు యంత్రాలు , సిబ్బందిని ఉపయోగించుకొని షెడ్యూల్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో మురుగు నీటి కాలువల్లో పూడిక తీత , పిచ్చి చెట్లు ,పొదలు తొలగించడం, , వీధులు ఊడ్చుట , చెత్త కుప్పలు ఎత్తడం , గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ క్లియర్ చేయడం , ప్లాస్టిక్ నిషేధం ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడం తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎస్ ఇ గురువీర , ఇ ఇ రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఎ సి పి శ్రీహరి , ఆర్ ఓ ఆంజనేయులు , డి ఇ శాంతి స్వరూప్ , ఎ ఇ జమీల్ , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , సంపత్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , వార్డు అధికారులు , వార్డు అసిస్టెంట్ లు , జవాన్లు తదితరులు పాల్గొన్నారు .

# జిల్లాలో 14 వేల 388 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు లభ్యం.....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి యూరియా పంపిణీ ప్రారంభం..
- యూరియా లభ్యతపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)
ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 14 వేల 388 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 10 వేల 88 మెట్రిక్ టన్నుల స్టాక్ వచ్చిందని, జిల్లాలో మరో 4300 మెట్రిక్ టన్నుల స్టాక్ రిజర్వ్ ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి కొరతలు లేవని తెలిపారు. మన జిల్లాలో ఇప్పటివరకు రైతులకు 18 వేల 982 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ వచ్చే వరకు ఆఫ్ లైన్ పద్ధతిలో రైతు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 82 ప్యాక్స్ కేంద్రాలు, 84 ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం ద్వారా యూరియా అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన మేర మాత్రమే యూరియా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆటపాటలతో ముగిసిన ఎన్టిపిసి బై బై మేలా



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్టిపిసి మహాత్మా గాంధీ స్టేడియంలో జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన బై బై మేళా మంగళవారం రాత్రి ఆహ్లాదకరంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ కమిషన్ నెంబర్ వడ్డేపల్లి రామచందర్ హాజరు కాగా రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత దీప్తి మహిళా సమితి ,అధ్యక్షురాలు రాఖీ సమంత ఐఎన్టియుసి సెంట్రల్ ఎన్బీసీ మెంబర్ బాబర్ సలీం పాషా, గుర్తింపు యూనియన్ బి ఎం ఎస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి కార్యదర్శి సాగర్ రాజు జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ కార్యదర్శి రాజ నరసయ్య, ఐఎన్టియుసి వేముల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. ఈడి సమంత జ్యోతి ప్రజ్జనులతో కార్యక్రమం ప్రారంభమైంది అనంతరం ఇండియన్ హైడల్స్ ఆటపాటలతో బాయ్ బాయ్ మేళ అందర్నీ ఆకట్టుకుంది ప్రముఖ గాయని ప్రత్యూష పాటలతో అలరించారు. ఎన్టిపిసి ఉద్యోగులు అధికారులు కుటుంబాలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ శుభాకాంక్షలు



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 30/అక్షరం న్యూస్ -:
ది. 30/12/2025 మంగళవారం రోజున శ్రీరాంపూర్ లో జరుగుతున్న కంపెనీ లెవెల్ అథ్లెటిక్స్ పోటీలో పాల్గొంటున్న కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ క్రీడాకారులకు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే వారు మాట్లాడుతూ అథ్లెటిక్స్ లో కంపెనీ లెవెల్ స్థాయి నుండి కోల్ ఇండియా లెవెల్ వరకు సింగరేణి సంస్థ పేరును నిలబెట్టాలని, కొత్తగూడెం ఏరియా మరియు కార్పొరేట్ క్రీడాకారులు మంచి క్రీడ స్ఫూర్తి తో విజయం సాధించి మన సింగరేణి సంస్థ యొక్క పేరును ప్రథమ స్థానంలో నిలబెట్టే విధంగా విజయాలు సాధించాలని ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ అందరు క్రీడాకారిణి, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కెసిఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?

- పాలమూరు-రంగారెడ్డిపై మాట్లాడుతారా
- రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఇదే చర్చ
- 2న తిరిగి ప్రారంభం కానున్న అసెంబ్లీ



హైదరాబాద్,డిసెంబరు 30 అక్షరం న్యూస్ : కెసిఆర్ తొలిరోజు అసెంబ్లీకి వచ్చారు. మళ్లీ వస్తారా అని అందరి అభిప్రాయంగా ఉంది. అసెంబ్లీలో ఆయన మాట్లాడితే చూడాలని కూడా చాలాంది అభిప్రాయంగా ఉంది. కెసిఆర్ మీడియా ముందుకన్నా, అసెంబ్లీలో తన వాణి వినిపించి ఆరోపణలకు సమాధానం చెప్పాలని కోరుకుంటున్నారు. 2న తిరిగి అసెంబ్లీ సమావేశం కానుంది. అయితే కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా లేదా అంటూ గత కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో జరుగుతున్న వేళ, సోమవారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. కేవలం కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు. ఆయనకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. సోమవారం ఎట్టకేలకు శాసనసభలో వచ్చి కూర్చున్నారు. సభలోకి వచ్చిన కొద్ది నిమిషాలకే బయటకు వెళ్లిపోయారు. అయితే, ఆయన చర్య గులాబీ శ్రేణుల్లో ఎక్కడలేని ఉత్సాహాన్ని నింపింది. వెంటనే ఇలా వచ్చి అలా వెళ్లిపోయిన కేసీఆర్ తిరిగి కొత్త సంవత్సరం రెండో రోజు నుంచి జరిగే సమావేశాలకు వస్తారా? లేదా? అనే కొత్త చర్చ రాజకీయ వర్గాల్లో, సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. కేసీఆర్ తప్పకుండా సభకు వస్తారని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై మాట్లాడతారని బీఆర్ఎస్ శ్రేణులు గట్టిగా నమ్ముతున్నాయి. ఎందుకంటే కెసిఆర్ వస్తారని, మాట్లాడుతారని గతకొంత కాలంగా హరీష్ రావు, కెటిఆర్ఉ చెబుతూ వచ్చారు. సోమవారం కేసీఆర్ శాసనసభకు రావడం ఖరారు కావడంతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉదయమే పార్టీ ఎమ్మెల్యేలు ఆయనకు స్వాగతం పలికేందుకు వేచి ఉన్నారు. దాంతో అక్కడంతా హడావుడి కనిపించింది. బీఆర్ఎస్ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తదితరులు కేసీఆర్‌కు స్వాగతం పలికారు. ఆయన మొదట అసెంబ్లీ లాబీలో తనకు కేటాయించిన ప్రతిపక్ష నేత ఛాంబర్‌లోకి వెళ్లారు. అక్కడే సభకు సంబంధించిన హాజరు నమోదు పత్రంలో సంతకం చేశారు. తర్వాత అసెంబ్లీ హాల్లోకి వెళ్లి కూర్చున్నారు. కొద్ది నిమిషాల్లోనే తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై చర్చ జరుపుదామని, కేసీఆర్ సభకు రావాలంటూ ఈ మధ్యకాలంలో అధికార పార్టీ నేతలు సవాల్ విసురుతున్నారు. ఈ నేపథ్యంలోనే జనవరి రెండు లేదా మూడో తేదీన కేసీఆర్ శాసనసభకు వస్తారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీలో చర్చించే అంశాలపై స్పష్టత వచ్చాక, చర్చించే అంశాలను బట్టి కేసీఆర్ పాల్గొనే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా, గత ప్రభుత్వాల ప్రతిపాదనలు, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తీసుకున్న నిర్ణయాలపై కేసీఆర్ మాట్లాడతారని సమాచారం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరి వల్ల రెండు జిల్లాల రైతులకు ఎలాంటి నష్టం

జరగనుందో కేసీఆర్ ప్రస్తావిస్తారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అసెంబ్లీ సమావేశాల తర్వాత ఇదే అంశంపై క్షేత్రస్థాయి కార్యాచరణ సిద్ధం చేసి, ప్రజల్లోకి వెళ్తారని అంటున్నారు. రెండు అంశాలపై అసెంబ్లీ వేదికగా ఏం చెప్పాలి? ఇప్పటివరకు ఎదురైన ఇబ్బందులు, భవిష్యత్‌లో ఏర్పడే ప్రమాదాలు వంటి వాటిపై కేసీఆర్ సంబంధిత నిపుణులతో చర్చలు జరుపుతూ సన్నద్ధం అవుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఒకరు తెలిపారు. అయితే విపక్షనేతగా ఈ రెండేళ్ల కాలంలో అసెంబ్లీలో కెసిఆర్ ఎక్కడా కనిపించలేదు. కేవలం సంతకం పెట్టి వెళ్లిపోయారు. కనీసం ఇప్పుడైనా రాకుటే ఇక బిఆర్ఎస్‌పై ప్రజల్లో నమ్మకం కూడా కానరాదు.

# సిపిఐ, ప్రజాసంఘాల్లో 30 మంది యువకుల చేరిక..

**కొత్తగూడెం 50వ డివిజన్-28వార్డులో సిపిఐకి మరింత పెరిగిన బలం.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో చేరిన యూత్.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 30 / అక్షరం న్యూస్ - : కొత్తగూడెం పట్టణ పరిధిలో 50వ డివిజన్, మున్సిపల్ 28వ వార్డు (నెహ్రూ బస్తి, రామాటాకీస్) ఏరియాకు చెందిన 30 మంది యువకులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో మంగళవారం సిపిఐలో చేరారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో జరిగిన కార్యక్రమంలో యువకులు స్టాలిన్, సాయి, కార్తీక్, జేమ్స్, అమ్ములు, సంజయ్ తదితర 30మంది యువకులకు సాబీర్ పాషా ఎర్ర కందివాకప్పి పార్టీ, ప్రజాసంఘాల్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ యువకుల చేరికతో 50వ డివిజన్లో సిపిఐకి మరింత బలం పెరిగిందని, నూతనంగా చేరిన యువకులు డివిజన్ పరిధిలో ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిస్కారాని కృషిచేయాలని, అదేవిధంగా పేదవర్గాలకు సేవలందించి చేరువకావాలని సూచించారు.

# రైతులకు కలిసి రాని కాలం

హైదరాబాద్, డిసెంబరు 30 (అక్షరం న్యూస్

పంట పండించే రైతులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. విత్తనాలు మొదలుకుని, యూరియా, ఇతర క్రిమి సంహారక మందులు ఇలా అనేక చోట్ల దగాపడుతూనే ఉన్నాడు. కాలం కలిసి వస్తే గిట్టుబాటు ధరల సమస్. కాలం కసలి రాకపోతే పంటలు ఎండిపోవడంతో వచ్చే కష్టాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతల విషయంలో ఎందుకనో స్పష్టమైన విధానంలో ముందుకు రావడం లేదు. రైతుభరోసా పేరుతో బురిడీ కొట్టించడం తప్ప సకాలంలో ఎరువులు విత్తనాలు సరఫరా చేయడం లేదు. యూరియా కష్టాలు తీరడం లేదు. పంటలను సకాలంలో కొనడం లేదు. కొన్నా గిట్టుబాటు ధరలు చెట్టించడం లేదు. ఈ సమస్యలు ఎవరు అధికారంలోకి వచ్చినా తీరడం లేదు. 2025 సంవత్సరంలో రైతులకు పెద్దగా లాభం దక్కలేదు. కష్టపడ్డా గిట్టుబాటు ధరలు దక్కలేదు. అన్ని పంటలకు ఇదే సమస్య ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్యల కారరణంగా రైతులు ఏటా చిత్తవుతున్నారు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రైతులను, నిపుణులను కూర్చోబెట్టి చర్చించడం లేదు. ఈయేడు పత్తి, మిర్చి, వరి పంటలను అధిక వర్ళ్షాలు దెబ్బతీసాయి. వచ్చిన పంటలను అమ్ముకుందామంటే గిట్టుబాటు ధరలు రావడం లేదు. రకరరకాల కారణాలతో గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు. పత్తిరైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. అధిక వర్షాలతో పంట దిగుబడి తగ్గిందంటే ధరల్లో కోత విధించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొదట్లో సీసీఐకి పత్తిని విక్రయించిన చాలామంది రైతులకు మద్దతు ధర లభించలేదు. తేమ పేరిట ధర తగ్గించడంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. కొద్దిమంది నిల్వచేసుకుని ఇప్పుడు అమ్ముకుందామంటే సీసీఐ కోత విధించడంతో పాటు పత్తి బీబీ స్పెషల్ నుంచి మెక్‌మోడ్ కుమారిందని నెల వ్యవధిలో రూ.100కు పైగా కోత విధించారు. అయినా మద్దతు ధరకు రూ.100 నుంచి రూ.200 వరకు తగ్గించి కొనుగోళ్లు చేస్తుండటంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వానలతో ఇబ్బందులు పడి పంటను సరైన ధర వచ్చే వరకు చూసి విక్రయిద్దామంటే ఇప్పుడు నాణ్యత పేరుతో కోతలు విధిస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు పెట్టకుండా పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏటా పత్తి రైతుకు సీజన్ ఆరంభం నుంచి తిప్పలు తప్పడం లేదు. ప్రతికూల పరిస్థితుల్లో చేతికి వచ్చిన కొద్దిపాటి పత్తిని అమ్ముకునేందుకు కష్టాలు పడాల్సివస్తోంది. మొదట్లో తేమ పేరుతో మద్దతు ధర దక్కలేదు, ఇప్పుడేమో నాణ్యత లేదంటూ సీసీఐ ధరల్లో కోత విధించడంతో రైతులు నష్టపోతున్నారు. నెల రోజుల వ్యవధిలో రూ.100కు పైగా కోత పెట్టడంపై పత్తి రైతులు



ఆందోళన చెందుతున్నారు. సీసీఐ రూ.8,010 మద్దతు ధర ఇస్తుండగా, గరిష్టంగా రూ.7,800 తో మాత్రమే పత్తి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఉభయ రాష్ట్రాల్లో వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేపట్టారు. జిల్లా కేంద్రంలో 1 చొప్పున కొనుగోలు కేంద్రాలను సీసీఐ ఏర్పాటు చేసింది. పత్తిలో తేమ సంగతి పక్కన పెడితే పత్తిలో నాణ్యతాప్రమాణాలు తగ్గుతున్నాయని తొలుత రూ.50 కోత పెట్టి రూ.8,060 ధరతో కొనుగోళ్లు చేపట్టారు. మళ్లీ మరోమారు రూ.50 కోతపెట్టింది. ప్రస్తుతం పత్తిలో 8 శాతం తేమ ఉంటే రూ.8,010 మద్దతు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నా, గరిష్టంగా రూ.7,800 ధర మాత్రమే పెడుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు. సీసీఐ నిబంధనలతో విసుగు చెందిన రైతులు నగదు ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు రూ.7 వేలకే విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు తక్కువ ధరలను చూపి పత్తి కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. సీసీఐ నిబంధనలు రైతులకు ఇబ్బందికరంగా మారడంతో దిక్కుతోచని స్థితుల్లో గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు.

రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసిన వ్యాపారులు కపాస్ యాప్‌లో బుక్ చేసుకుని రైతుల పేరిట భూమి కాగితాలు, ఆధార్ చూపించి లాభాలు పొందుతున్నారు. వ్యాపారులకు కొనుగోలు సెంటర్ల వద్ద కొంతమంది ఆఫీసర్లు కొమ్ముకాస్తున్నారనే విమర్శలున్నాయి. సీసీఐ తీరుతో రైతులు నష్టపోతుండగా, రైతుల నుంచి కొనుగోలు చేసి వ్యాపారం చేసే దళారులు బాగుపడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆంధ్రాలో 2025 సంవత్సరం మొత్తంలో రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా రాలేదు. మిర్చి ధర సగానికి పడిపోయింది. ప్రభుత్వం ప్రకటించిన వ్యత్యాస ధర పథకం ఏమైందో తెలియదు. పొగాకు లెటర్ ఇచ్చిన కంపెనీలు పొగాకు కొనకుండా ఎగనామం పెట్టారు. ప్రభుత్వం 6 వేలకు, 9 వేలకు కొనిపిస్తానని కేంద్రాలు తెరిచింది. ప్రభుత్వం ప్రకటించిన ధర 10 శాతం మందికి కూడా రాలేదు. అత్యధిక భాగం 3 వేలకు అమ్ముకోవాల్సి వచ్చింది. ఇంకా రైతుల దగ్గర పొగాకు ఉండిపోయింది. ఉల్లి రైతుకు కిలోకు రూపాయి కూడా రాని సందర్భాలు ఉన్నాయి, పారబోసిన సందర్భాలు ఉన్నాయి, పశువులను మేపిన సందర్భాలు ఉన్నాయి. హెక్టారుకు 50 వేలు ఎవరికి ఇచ్చారో, ఎందరికి ఇచ్చారో తెలియదు. మామిడి రైతులకు కిలో 12 రూపాయలకు కొనాలని, 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ముదరా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ముదరా 190 కోట్లు తీసుకున్న ఫ్యాక్టరీలు కుమ్మక్కై కిలో రూ.3 నుండి రూ.6 మధ్యనే కోనుగోలు చేశాయి. రైతులు రోడ్లపై పారబోయడం, చెట్లను నరికి వేయడం చూశాం. కోకో రైతులకు 11.84 కోట్ల రూపాయలు ఇచ్చారు. సగం మంది రైతులకే అందాయి. ముందుగా అమ్ముకున్న రైతులు ఉసూరుమన్నారు. పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెట్టినా ప్రైవేట్ వ్యాపారుల పెత్తనమే సాగింది. క్వింటాలు రూ.7710 మద్దతు ధర కాగా, రైతులు రూ.5000 నుండి రూ.6000 మధ్యనే అమ్ముకుంటున్నారు. టమోటా రైతులు పశువులు మేపుకున్న పరిస్థితి చూశాం. పప్పుసెనగ, మొక్కజొన్న అయినకాడికి అమ్ముకోవడం తప్ప ప్రభుత్వం ఆదుకున్నది లేదు. అరటికాయలు మార్కెట్‌కు తెచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని తోటలలో వదిలివేయడం, పశువులను మేపడం చూశాం. రైతులు కోల్పోయింది వేల కోట్లు, ప్రభుత్వం చెల్లించింది 201 కోట్లుగా తేలింది. మొత్తంగా పంట ఏదైనా కష్టం తప్పడం లేదు..నష్టం తప్పడం లేదు. పాలకులు మాత్రం మాటలతో సరిపెడుతున్నారు.

# డిమాండ్ ఆధారిత పంటల పేరుతో బురిడీ

- ఏ పంట పండించినా అందని గిట్టుబాటు
- రైతులను ఆదుకోవడంలో మాటలతో కాలయాపన

అమరావతి,డిసెంబర్30అక్షరం న్యూస్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా డిమాండ్ ఆధారిత పంటలు పండించాలని చెప్తున్నారు. అయినా ఏ పంట పండించినా కొంటామన్న గ్యారెంటీ ఇవ్వలేదు. కర్నూలులో ఉల్లిరైతులు, చిత్తూరులో మామిడి రైతులు చిత్తయినా ఆదుకునే ప్రయత్నం చేయలేదు. మాటలతోనే సరిపుచ్చారు. గత ఏడాది ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికలో రాష్ట్రంలో ఆక్వా కల్చర్ సాగు 2 లక్షల హెక్టార్ల నుండి రాబోయే కాలంలో 5 లక్షల హెక్టార్లు పెంచాలని సూచించారు. ఆంధ్రా ఫిష్-ఆంధ్రా ఫుడ్-గుంటూరు మిర్చి తదితర బ్రాండ్లకు మంచి డిమాండ్ వస్తుందని పేర్కొన్నారు. ట్రంప్ సుంకాల దెబ్బకు రొయ్యల సాగు తీవ్రమైన సంక్షోభంలో పడిపోయింది. రొయ్యల రైతులను ఆదుకోవడానికి తీసుకున్న చర్యలు ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. గుంటూరు మిర్చి, చిత్తూరు మామిడి పల్ప్ ఎగుమతులు

దిగజారిపోయాయి. దిగుమతి సుంకాలు తొలగించడంతో పత్తి రైతు దివాళాకు దారితీసింది. డిమాండ్ ఆధారిత పంటలుగా రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి చిరుధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచాలని, వాటికి డిమాండ్ వస్తుందని చెప్తున్నారు. ఒకవైపు ముతక బియ్యం కొనకుండా ప్రజలంతా సన్నబియ్యం అడుగుతున్నారని చెప్తున్నారు. ముతక ధాన్యాలకు ఎక్కడ నుండి డిమాండ్ వస్తుందో తెలియడం లేదు. అన్నదాతలు పంటలు మార్పిడి పాటించాలని చెప్తున్నారు. అలాంటి ప్రణాళిక ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించాలి. రైతుకు ఏ పంటకు సరైన ధర కల్పిస్తామని హామీ ఇస్తే ఆ పంట సాగు చేస్తారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు మార్కెట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయి. రైతు ఏ పంట పండించినా తిమ్మిని బమ్మిని చేయగలిగిన మార్కెట్ శక్తుల చేతిలో పెత్తనం ఉంది. సుబాబుల్ కర్ర 10 సంవత్సరాలపాటు మార్కెట్ కమిటీల అజమాయిషీలో ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఆ వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్టర్ల వ్యవస్థను ఏ జిల్లాకు ఆ జిల్లా ధర నిర్ణయించే విధానం ప్రవేశపెట్టారు. సుబాబుల్ రైతాంగం తోటలు పీకివేసుకోవాల్సి వచ్చింది. పంటలను లాభదాయకమైన ధరకు కొనడానికి గ్యారంటీ చట్టం చేయాలని డా॥స్వామినాథన్ చెప్పారు. ఆ చట్టం చేయకుండా ఎన్ని కబుర్లు చెప్పినా రైతు మార్కెట్ మాయాజాలం నుండి బయటపడలేడు. ల్గ÷తు పంటలకు విలువ పెరగాలంటే ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సిఐఎ సదస్సులో ఎంఓయులు కుదుర్చుకున్నామని, 13 వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని చెప్పారు. ఎంఓయులు కుదుర్చుకోవడం 2000 సంవత్సరంలోనూ, 2015 లోనూ చూశాం. ఎన్ని వచ్చాయో రివ్యూ లేదు. కొత్తగా వస్తాయి అని చెప్తున్నారు. మూతపడి ఉన్న వాటి గురించి మాట్లాడటం లేదు. ఒకప్పుడు రాష్ట్రంలో చక్కెర పరిశ్రమ ప్రధానమైనదిగా ఉండేది. నేడు 29 ఫ్యాక్టరీలకుగాను 3 మాత్రమే నడుస్తున్నాయి. 2015లో చక్కెర పరిశ్రమపై వేసిన చౌదరి కమిషన్ నివేదిక బయటపెట్టలేదు. సహకార రంగంలో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఉండగా, మన పౌర సరఫరా శాఖ తెలంగాణ రాష్ట్రం నుండి పంచదార కొంటుంది. ప్రభుత్వం అజమాయిషీలో ఉన్న తిరుపతి దేవస్థానం కర్ణాటక నుండి చక్కెర కొంటుంది. మన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ రంగం అన్నా, సహకార రంగం అన్నా గిట్టదు. ఫ్యాక్టరీలను ప్రైవేటు వారికి అప్పగించిన కీర్తి గడించింది. సహకార బియ్యపు మిల్లులన్నీ మూత వేయించారు. పాడి రైతులు అభివృద్ధి గురించి చెప్పారు. రాష్ట్రంలో మూతబడి ఉన్న మూడు డెయిరీలను తెరిపించే చర్యలు లేవు. ఇప్పుడు ప్రతి నియోజకవర్గానికి ఒక ఫుడ్ ప్రాసెసింగ్ కారిడార్ అంటున్నారు. అవన్నీ కాగితాలకు పరిమితం కాకుండా ఉండాలి. నీటి భద్రత గురించి చెప్పారు. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. ప్రభుత్వం గత ఏడాది ప్రకటించిన సాగునీటి పత్రంలో గోదావరి బనకచర్ల ప్రాజెక్టు గురించి పి.పి.పి పద్ధతిలో సాగునీటి వ్యవస్థను సంస్కరిస్తామని చెప్పారు. సాగునీటి రంగంలో గేమ్ చేంజ్ అవుతుంది అని చెప్పారు. ఇవన్నీ ప్రైవేటుకు అప్పగించే చర్యలే. నీటి మీటర్లు బిగించి ప్రతి నీటి బొట్టుకు చార్జీ వసూలు చేస్తారు. మన రాష్ట్రానికి శక్తివంతమైన ఇరిగేషన్ వ్యవస్థ ప్రభుత్వానికి ఉన్నది. దానిని వదిలేసి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పచెప్పడం రైతులకు శ్రేయస్కరం కాదు.

# నేటినుంచి ప్రజల సేవలో ప్రభుత్వం

**టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

అమరావతి,డిసెంబరు 30అక్షరం న్యూస్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 'ప్రజల సేవలో ప్రభుత్వం' కార్యక్రమాన్ని డిసెంబరు 31, జనవరి 1 తేదీల్లో చేపట్టాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, సాధించిన విజయాలు, సంక్షేమ పథకాల అమలును వివరించాలన్నారు. 'ప్రజల సేవలో ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం అగమ్యగోచరంగా మారిందని, చంద్రబాబు సారథ్యంలో విజనరీ పాలన మొదలైందని చెప్పారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం దిశగా పరుగులు పెడుతోందన్నారు.

# జిల్లాలో యూరియా ఎరువులకు ఎలాంటి కొరత లేదు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 30 /అక్షరం న్యూస్ –

జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యాసంగి పంటల సాగును దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో యూరియా సరఫరా చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు.ప్రస్తుత యాసంగి కాలంలో జిల్లాలో మొక్కజొన్న మరియు వరి ప్రధాన పంటలుగా సాగు అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో మొక్కజొన్న పంట 38,500 ఎకరాల్లో, వరి పంట 8,750 ఎకరాల్లో సాగు అయిందని వెల్లడించారు. వరి నాట్లు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, ఈ విస్తీర్ణం రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు.ఈ విస్తీర్ణానికి అనుగుణంగా జిల్లాలో యూరియా అవసరాన్ని అంచనా వేసి సరఫరా చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాకు మొత్తం 28,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవగా, అందులో 8,750 మెట్రిక్ టన్నులు ఇప్పటికే సరఫరా అయ్యాయని తలిపారు. ప్రస్తుతం జిల్లాలోని గోదాముల్లో 1,35,800 బస్తాల యూరియా నిల్వలు ఉన్నాయని, అదనంగా 1,51,200 బస్తాల యూరియా త్వరలో జిల్లాకు చేరుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కావున రైతులు ఎవరూ యూరియా కొరతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమున్న చోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు నిరంతరంగా యూరియా సరఫరా చేయనున్నట్లు తెలిపారు.రైతులు అవసరానికి మించి యూరియా ముందుగానే కొనుగోలు చేసి నిల్వ చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇలా చేయడం వలన ఇతర రైతుల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని అన్నారుజిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన ఎరువుల సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ కష్టం చేశారు.యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం...

- జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.
- నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డీజేలు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు..
- మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు.
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం / డిసెంబర్ 30/ అక్షరం న్యూస్ –

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రజలకు సూచించారు.నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలను జరుపుకోవాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరుపున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని,నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని,అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజేలు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని,తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

సైబర్ నేరగాళ్లు నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఫోటోలు,మెసేజ్ లు పంపుతూ బ్యాంక్ అకౌంట్లలో ఉన్న నగదును కాజేయాలని కొత్త కొత్త దారులు ఎంచుకుంటున్నారు.కావునా తెలియని వ్యక్తుల వద్ద నుంచి మెసేజ్ లు వస్తే ఓపెన్ చేయొద్దని ఎస్పీ సూచించారు.



## పోలీసుల వారి సూచనలు, నిబంధనలు....

డిసెంబర్ 31వ తేదీన టపాసులు, %శ్రీ%మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టకూడదు,అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం.నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం.

మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం.వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది.ప్రభుత్వ, ప్రవేట్ ఆస్తులపై, రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టినా, అసభ్యంగా ప్రవర్తించినా, అట్టి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్దకాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలి. మైనర్లకు మద్యం అమ్మకూడదు.

బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం అని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.

పై అంశ్లలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.

అదేవిధంగా 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున ఎస్పీ రోహిత్ రాజు నూతన సంవత్సర శు భాకాంక్షలను తెలియజేశారు.

# సిపిఐ ఉద్యమ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలి...

- జనవరి 18న సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సావాలు.
- ప్రతి కమ్యూనిస్టు కుటుంబం వందేళ్ల ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలి.
- 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా .



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 30 / అక్షరం న్యూస్ – : సిపిఐ వందేళ్ల ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన సిపిఐ పట్టణ విస్తృత జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్ర కార్మిక, కర్షక, పేద ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ల బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలిరావాలని కోరారు. ప్రతి కమ్యూనిస్టు కుటుంబం ఈ చారిత్రక ఉత్సవాల్లో తప్పకుండా పాల్గొనాలన్నారు. వందేళ్ల ఉత్సవాల ప్రచారంలో భాగంగా ఈ నెల 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతా ద్వారా సిపిఐ పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టు భావజాలం మరింత అవసరమని, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ముందుండి పోరాడుతుందన్నారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఉత్సావాల ప్రచారంలో భాగంగా జనవరి 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాపితంగా ప్రచార జత కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని తెలిపారు. సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, పట్టణ నాయకులు నేరెళ్ల రమేష్, గొనె మణి, విజయలక్ష్మి, వంగ వెంకట్, గడ్డం రాజయ్య, ఎండి యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, గోపి కృష్ణ, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, గుత్తుల శ్రీనివాస్, పి సత్యనారాయణాచారి, తూముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టుగా బ్రతకడం ఒక వరం...

- కమ్యూనిస్టులు మరణించిన ప్రజల హృదయాలలో జీవించి ఉంటారు...
- అమరజీవి బరిగెల సాయిలు 7వ వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 30 / అక్షరం న్యూస్ – : అమరజీవి కామ్రేడ్ బరిగెల సాయిలు ఏడవ వర్ధంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా బరిగెల సాయిలు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పిస్తూ బరిగెల సాయిలు కొత్తగూడెం ప్రథమ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు అనేక సేవలు చేశారని అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జాతీయ ఉపాధ్యక్షులుగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ కార్మిక హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలు కొనసాగించిన వ్యక్తిగా ప్రజాసంఘాల నిర్మాణంలో తన జీవితాన్ని అంకితమిస్తూ విద్యార్థి యువజన నాయకుడిగా ప్రజానాట్యమండలి కళాకారుడిగా కార్మిక నాయకుడిగా విజ్ఞానవంతుడుగా విప్లవకారుడుగా సమాజ శ్రేయస్సుకోసం ఎనలేని సేవలను అందిస్తూ అకాల మరణం చెందడం భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రజా సంఘాలకి తీరని లోటుగా భావిస్తూ అతను లేకుండానే ఏడు సంవత్సరాలు గడవడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటుగా భావిస్తున్నామని సాబీర్ పాషా అన్నారు.రామవరం సిపిఐ పార్టీ బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభ కార్యక్రమంలో ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జాతీయ నాయకులు వంగా వెంకట్ గనిగల వీరస్వామి కొత్తగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శి కంచర్ల జమలయ్య జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు ఫయుం దాదా, జిల్లా సమితి సభ్యులు డి శేషయ్య, మునిగడప పద్మ ,రామవరం సిపిఐ టూ టౌన్ పరిధి ప్రజాసంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్, రామవరం డివిజన్ కార్యదర్శి మండల రాజేశ్వరరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ కమిటీ మెంబర్ సందెబోయిన శ్రీనివాస్, సూదనాల రమేష్, ముంజ శశికాంత్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎస్కే ఖయ్యూం, జావిద్, కొయ్యడ రవి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అజ్మీర బాలాజీ నాయక్ ,కొత్తగూడెం టౌన్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అంకుష్,టు ఇంక్లైన్ మాజీ సర్పంచ్ ప్రస్తుత వార్డు సభ్యులు గుగులోతు నగేష్ ఉపసర్పంచ్ సింగిరాల రమేష్,గోగుల కొండయ్య ,కొరిమి సురేష్, జలీల్, బరిగెల సత్యనారాయణ, పాటి మోహనరావు టోపీ సత్యనారాయణ, ఉర్సు సుదర్శన్, జనగాం రాజయ్య, దాసు,అల్లకొండ గోపి, కన్నయ్య, బడుగు రమేష్ భాస్కర్, మొగిలి, ఎన్ కృష్ణ, కుటుంబ కుటుంబ సభ్యులు బరిగెల సంపూర్ణ ,బరిగెల ప్రవీణ్, పద్మ లతా, బరిగెల భూపేష్, శ్రీలత, సాయి లోకేష్ కుమార్, సాయి వర్ధిని, లావణ్య సురేష్, రాజకుమార్,మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి ఎస్కె షాహిన్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కోయాడ వెంకన్న సామర్ల సమ్మయ్య కొత్తూరు మదనయ్య ఇండిగపల్లి శంకర్ మాటేటి అంజయ్య, తదితరులు పాల్గొని వర్ధంతి సభను విజయవంతం చేశారు.



# సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలకు చుంచుపల్లి మండలం నుండి భారీగా తరలి రావాలి..

- ప్రతి కమ్యూనిస్టు కుటుంబం ఉత్సవాల్లో పాలుపంచుకోవాలి .
- 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా .

భద్రాద్రి కొత్తగూడెం / చుంచుపల్లి / డిసెంబర్ 30 / అక్షరం న్యూస్ –

కొత్తగూడెం పట్టణంలో గల సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల విస్తృత జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్. కె .సాబీర్ పాషా పాల్గొని ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్ర కార్మిక, కర్షక, పేద , బడుగు ,బలహీన వర్గాల ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందని , ఖమ్మంలో జనవరి 18న జరిగే సిపిఐ వందేళ్ల బహిరంగ సభకు చుంచుపల్లి మండలం నుండి భారీగా తరలిరావాలని ఆయన కోరుతూ ,ప్రతి కమ్యూనిస్టు కుటుంబం వందేళ్ళ ఉత్సవాల్లో పాలు పాలుపంచుకోవాలన్నారు. వందేళ్ల ఉత్సవాల ప్రచారంలో భాగంగా ఈ నెల 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతా ద్వారా సిపిఐ పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన వారికి సూచిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ముందుండి పోరాడుతుందన్నారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.



## కాల భైరవుని దర్శించుకున్న బలగం సినిమా డైరెక్టర్ వేణు



హుస్నాబాద్/సిద్దిపేట డిసెంబర్ 30(అక్షరం న్యూస్)

హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్ గ్రామంలోని మహాసముద్రం గండిని మరియు కాలభైరవ దేవాలయ పరిసరాలను బలగం సినిమా డైరెక్టర్ వేణు నూతనంగా నిర్మించే సినిమా 'ఎల్లమ్మ చిత్రం' కొరకు మహాసముద్రం గండి చుట్టూ వున్నా పరిసరాలను పర్యవేక్షించారు. అనంతరం గుట్టలలో వెలసిన కాలభైరవ స్వామికి డైరెక్టర్ వేణు ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న... మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దంపతులు...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని తెల్లవారుజామున బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి ఏటా తిరుమల శ్రీవారిని వైకుంఠ ఏకాదశి సందర్భంగా దర్శించుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు.

## వియం బంజారా పోలీస్ స్టేషన్ ను సందర్శించిన... కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 తల్లాడ (అక్షరం న్యూస్)

పెనుబల్లి : వియం బంజారా పోలీస్ స్టేషన్ ను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏసీపీ స్టేషన్ నిర్వహణ,పోలీసుల పనితీరు,విచారణ నివేదికలు,సి సి టీ ఎన్ ఎస్ అప్లోడ్,జనరల్ డైరీ రికార్డులను,సీజ్ చేసిన వాహనాలు,పరిసరాలను పరిశీలించారు.చుడికైనా పోలీసులు దృష్టి పెట్టాలని రౌడీషీటర్లు, హిస్టరీ దృష్టి పెట్టాలని అన్నారు.గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు,డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు.విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ..వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలను నిఘా పెట్టాలన్నారు.

## హరిపురం సర్పంచ్ విజయ నాగరాజు యాదవ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



ఓదెల పెద్దపల్లి డిసెంబర్ 30(అక్షరం న్యూస్)

ఓదెల మండలలో హరిపురం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ విజయ నాగరాజు యాదవ్ మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ లిరెడ్డి నిలిదాసరి నివాసంలో కలిసినారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ విజయ నాగరాజు యాదవ్ ని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ముప్పు రాకేష్,ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యుల దాసరి మహేందర్,అనిత ఓదెల,పద్మ కైలేషన్, రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీలో అన్ని
# అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం.....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..
- ఏదులాపురం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ఏదులాపురం, డిసెంబర్ 30(అక్షరం న్యూస్)

ఏదులాపురం మున్సిపాలిటీలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ లో ఏదులాపురం చెరువు నాలాపై రూ. 20.25 లక్షలతో చేపట్టనున్న కల్వర్ట్ నిర్మాణ పనులకు, సాయి గణేష్ నగర్ లోని ఎన్.ఎస్.పి. కాల్వపై రూ. 15.70 లక్షలతో చేపట్టనున్న కల్వర్ట్, పోలేపల్లి డబుల్ బెడ్ రూం కాలనీలో రూ. 25 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీలో 2 కల్వర్ట్ లు, డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలో అవసరమైన సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి వెనుకడుగు వేయకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో వందకు వంద శాతం ప్రతి రోడ్డును సిమెంట్ రోడ్డుగా మారుస్తామని, దాంతో పాటు డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి ఎక్కడ ఇబ్బందులు లేకుండా చేసి ఏదులాపురంను రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ మున్సిపాలిటీగా తయారు చేస్తామని తెలిపారు. శాశ్వతంగా త్రాగునీటి తో సహా స్థానికంగా కావలసిన మౌళిక వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తున్నదని, పేదలకు సన్న బియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుతో పాటు పాత రేషన్ కార్డులో పేర్లను చేర్చడం, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పిల్లలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వచ్చిన మొదటి 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు 25 లక్షల రైతన్నలకు చెందిన రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమవారం నాడు లబ్ధిదారులు కట్టిన ఇంటి లెవెల్ ననుసరించి చెల్లింపులు చేస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో పాలేరు నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేయడంతో పాటుగా ఏదులాపురం మున్సిపాలిటీలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తెలంగాణలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పోలేపల్లి డబల్ బెడ్ రూంల 56 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లా స్థాయి సమన్వయ సమావేశాలు

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 30 అక్షరం న్యూస్బీ

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఆపరేషన్ స్మైల్%-శ××% కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ అధ్యక్షతన డీసీపీ కార్యాలయం, మంచిర్యాలలో ఒక సమావేశం జరగగా, పెద్దపల్లి జోన్ పరిధిలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఏసీపీ కార్యాలయంలో మరో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో డీడబ్ల్యుఓ, డీసీపీయూ, సీడబ్ల్యుసీ, కార్మిక, ఆరోగ్య, విద్యా శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.సమావేశంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్, పెద్దపల్లి జోన్ (పెద్దపల్లి, గోదావరిఖని సబ్ డివిజన్) ప్రాంతాల్లో 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన బాలురు, బాలికల వివరాలను సేకరించి గుర్తించి, వారి తల్లిదండ్రులకు అప్పగించి కౌన్సిలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా బాలకార్మికులు, బిక్షాటనలో ఉన్న పిల్లలు, వదిలివేయబడ్డ పిల్లలను గుర్తించి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, బలవంతపు బిక్షాటనకు పాల్పడే వారిపై, వెట్టి చాకిరి చేయించిన వారిపై కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.ఈ నేపథ్యంలో జనవరి 1 నుండి జనవరి 31 వరకు "ఆపరేషన్ స్మైల్%-శ××%" ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ స్థాయి అధికారిని నియమించి, ఆయన ఆధ్వర్యంలో నలుగురు సిబ్బంది మరియు ఒక మహిళా కానిస్టేబుల్‌ను నియమించనున్నట్లు పేర్కొన్నారు. సేకరించిన సమాచారాన్ని పోలీస్ కమిషనరేట్ స్థాయిలో సమీకరించి, హైదరాబాద్‌లోని మహిళా భద్రతా విభాగం అధికారులకు పంపించడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, తమ పరిసరాల్లో తప్పిపోయిన బాలురు, బాలికలు, బాలకార్మికులు లేదా బిక్షాటనలో ఉన్న పిల్లల గురించి సమాచారం ఉంటే పోలీస్ శాఖకు వెంటనే తెలియజేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## రైతులకు న్యాయమైన రుణ పరిమితులు నిర్ణయించడమే లక్ష్యం...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రైతులకు మరింత మేలు చేసే వైవిధ్యమైన పంటలను ప్రోత్సహిస్తూ రుణ విధానాలు..
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పంటల వారీగా రుణ పరిమితుల ఖరారు..
- ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ 2026%-%27 సంవత్సరానికి వ్యవసాయ రుణాల స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

వ్యవసాయ ఖర్చులు ఏటేటా పెరుగుతున్న క్రమంలో రైతులకు వాస్తవికంగా, న్యాయంగా రుణ పరిమితులు నిర్ణయించాల్సిన అవసరం ఉందని, రైతులకు సహకార బ్యాంకులే ఆర్థికంగా ప్రధాన ఆధారంగా నిలవాలని డిసిసి బ్యాంక్ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పరిధిలో 2026%-%27 సంవత్సరానికి సంబంధించి వివిధ పంటలపై స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ణయాలపై డిసిసి బ్యాంక్ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్, జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంటల సాగు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట సవరణలు చేసేందుకు సమావేశంలో చర్చ జరిగింది.ముందుగా డిసిసి బ్యాంక్ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత బ్యాంకు సందర్శించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బ్యాంకు కార్యకలాపాలను పరిశీలించారు. 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు, సాగునీరు, కూలీల ఖర్చులు, యంత్రాల అద్దె వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని భూమి స్థాయిలో రైతులకు మేలు చేసే విధంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఉండాలని అన్నారు.రైతు వ్యవసాయంలో లాభసాటిగా ప్రోత్సహించేందుకు అవసరమైన ఆర్థిక భరోసా కు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిజమైన ఖర్చులకు అనుగుణంగా ఉండాలన్నారు.సహకార బ్యాంకులు రైతుల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవశ్యకత ఉందని స్పష్టం చేశారు.వరి, జొన్న, మక్క, రాగి, సజ్జలు, గోధుమలు, మైనర్ మిల్లెట్స్, రెడ్‌గ్రామ్ , మినుములు, పెసర్లు, వేరుశనగ, పత్తి, నువ్వులు, చెరుకు, పలు రకాల పూలు, కూరగాయలు, పైకప్పు తోటలు, వివిధ రకాల పండ్లు, సాగు తోటలు, తదితర పంటలకు ప్రాంతాల సాగు పరిస్థితులు, పాడి పశు వులు, ఆవులు, గొర్రెలు, మేకలు పెంపకంపై ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల అనుగుణంగా ప్రతిపాదిత రుణ పరిమితులపై విస్తృతంగా చర్చ జరిగింది. అవసరమైన చోట సవరణలు చేసి తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.రైతు వ్యవసాయం చేసేందుకు ధైర్యంగా ముందుకు వచ్చేందుకు, దానికి అవసరమైన ఆర్థిక భరోసా ఇవ్వాల్సిన బాధ్యత సహకార బ్యాంకులది అన్నారు . రైతు నష్టపోకుండా ప్రతి రూపాయి రుణం రైతు పంటకు, రైతు అభివృద్ధికి గుర్తింపుగా మారాలని, పారదర్శకంగా, సమయానికి రుణాలు అందించడం ద్వారా రైతుల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో బ్యాంకు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. రైతులకు గరిష్ట ప్రయోజనం చేకూర్చేలా తుది నిర్ణయాలు తీసుకుని ప్రతిపాదనలు పంపనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయతో చివరి వరకు పోరాడితే విజయం...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..
- క్రీడలు మనిషిలోని నైపుణ్యతను, క్రీడాస్ఫూర్తిని చాటుతుంది..
- విజయ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ లీగ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

క్రీడలలో ముందుకు సాగాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, జట్టులో క్రీడాకారుల సమన్వయంతోనే విజయం సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కొణిజర్ల లోని విజయ ఇంజనీరింగ్ కళాశాల మైదానం నందు నిర్వహిస్తున్న ఈతరం క్లబ్, ఈనాడు ఆధ్వర్యంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ క్రికెట్ లీగ్ 2025' ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల ముంగిపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఫైనల్ పోటీలలో సీనియర్ విభాగంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల, ఖమ్మం ఎస్ఆర్బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో హార్వెస్ట్ జూనియర్ కళాశాల, కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టులకు విభాగాల వారిగా విజేతలకు, రన్నరఫ్ జట్టులకు ట్రోఫీలను జిల్లా కలెక్టర్ ప్రధానం చేసి, ప్రోత్సాహక బహుమతులను క్రీడాకారులకు కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి యువతకు క్రీడల పట్ల మరింత అసక్తి పెరగాల్సిన అవసరం ఉందని, క్రీడల వల్ల సమయస్ఫూర్తి, ఐకత్య నేర్చుకుంటామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఖమ్మం నగరంలో కనీస సౌకర్యాలతో పాటు పిల్లలకు క్రీడలు ఆడుకునేందుకు వసతుల కల్పన చేస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ఉషాకిరణ్, రవిమారుత్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 2026 వరకు కూనారం ఆర్.ఓ.బి నిర్మాణం పూర్తి చేయాలి

.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఆర్.ఓ.బీ పెండింగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

4 నెలల కాలంలో జడ్పీ కార్యాలయం నిర్మాణం పూర్తి చేయాలి

పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-30 అక్షరం న్యూస్‌బీ

జూలై 2026 వరకు కూనారం ఆర్.ఓ.బి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ, జడ్పి కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఆర్ అండ్ బి అధికారులకు అప్పగించాలని కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారి కి సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, జూలై 2026 నాటికి ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి 2026 నాటికి అండర్ పాస్ నిర్మాణ పనులు రైల్వే శాఖ పూర్తి చేయాలని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ నిర్మాణ పనులు పూర్తి చేసి, అవసరమైన ల్యాండ్ స్కేపింగ్ పనులు చేపట్టాలని అన్నారు. అతిథి గృహం వద్ద వి.ఐ.పి లు బస చేసే సమయంలో భద్రత సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయ సమీపంలో నిర్మిస్తున్న జడ్పీ కార్యాలయం నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, పనులలో వేగం పెంచాలని ఏప్రిల్ 2026 నాటికి జడ్పీ కార్యాలయం అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఈఈ ఆర్ %౨%బీ భావ్ సింగ్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి..

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ... డిసెంబర్ 31 రాత్రి జాతీయ రహదారి, ప్రధాన రహదారులపై వేడుకలు నిషేధించబడ్డాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలను నడపవద్దని, మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లిదండ్రులను క్షోభకు గురిచేయవద్దన్నారు. మద్యం దుకాణదారులు నిర్ణీత సమయం వరకే విక్రయాలు చేయాలన్నారు. అర్ధరాత్రి గుంపులు గుంపులుగా తిరుగుతూ.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా



స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకోవాలని విద్యార్థులు, యువతకు సూచించారు.మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపడతాయని స్పష్టం చేశారు.శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్, షీ టీమ్స్, పెట్రోలింగ్ బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తాయని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, బాణసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడతామని, డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయానికి మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రెస్టారెంట్లు, షాపుల పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అసభ్యకర డాన్స్ కార్యక్రమాలు నిర్వహించరాదని హెచ్చరించారు. డ్రంకెన్ అండ్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని, మైనర్లకు వాహనాలు ఇచ్చే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా, బైక్ రేసులు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు కొనసాగుతుందన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సభ్యత్వం

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 వైరా ( అక్షరం న్యూస్)

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినం పురస్కరించుకొని జిల్లా 320 ఈ ప్రియతమ గవర్నర్ మదన్మోహన్ రేపాల పిలుపుమేరకు మంగళవారం వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుగ్గల మాధవికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సభ్యత్వం అందించారు. నూతన సభ్యురాలు అయిన సుగ్గల మాధవి ని క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత స్పాన్సర్ గా వ్యవహరించి క్లబ్బులో కి ఆహ్వానించి లయన్స్ క్లబ్ పిన్నును అందజేసి ఘనంగా సన్మానించారు అనంతరం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సర్టిఫికెట్ను సునీత అందించారు ఈ సందర్భంగా రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రావు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పుట్టినరోజున ప్రతి క్లబ్ కూడా ఒక నూతన సభ్యుడిని చేర్పించాలని ఉద్దేశంతో ఈరోజు చేర్పించడం జరిగిందని అదేవిధంగా గవర్నర్ పిలుపుమేరకు క్లబ్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయలతో శ్రీ సత్య సాయి గోశాలకు గోవులకు గో గ్రాసం అందించిసేవా



కార్యక్రమం నిర్వహించమని ఈ సందర్భంగా తెలిపారు. మిషన్ 1.5 భాగంగా సభ్యత నమోదును రీజన్లో ఉన్న ప్రతి క్లబ్ సభ్యత్వ నమోదు పెంచాలని సూచించారు. ప్రతి క్లబ్బులో నూతన సభ్యుడిని చేర్పించిన స్పాన్సర్ కు జనవరి 14 తారీఖు ఎం జె ఎఫ్ అభినందన కార్యక్రమంలో అవార్డును సర్టిఫికెట్ అందిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు క్లబ్ ట్రెజరర్ గద్దె నీరజ సుగ్గల మాధవి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధే లక్ష్యంగా మండల అధికారులను కలిసిన కోడూరుసర్పంచ్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 30: మండలంలోని కోడూరు గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గోడిశాల లలితా%-%సోమయ్య గ్రామాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ఎంపీడీవో శ్రీనివాసులు , తహసీల్దార్ ఫణికిషోర్ , ఎస్ఐ నరేష్ యాదవ్ లను సోమవారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని కోరుతూ, తమ గ్రామానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించారని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చాగంటి యాదగిరి, వార్డు సభ్యులు దాసరి లక్ష్మి, భాషపాక మధు, దుబ్బాక స్వాతి%-%అజిత్, గౌడ వీరేష్, చిట్యాల స్వామి, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోరిగే అంజయ్య , గోడిశాల హరీష్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజు పటేల్



ఓదెల పెద్దపల్లి డిసెంబర్ 30(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని భాయమ్మ పల్లె గ్రామంలో నూతన సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజు పటేల్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పడాల భాగ్యలక్ష్మి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలందరికీ ఒకే విధంగా ఉండేలా ప్రతి ఒక్క మహిళా సభ్యురాలికి చీరలను అందించాలని నిర్ణయించడం జరిగింది. ఇందులో భాగంగా ఎన్నికల ముందు మహిళా సంఘ సభ్యులు అందరూ ఒక డ్రెస్ కోడ్ ఉండేలా చీరల పంపిణీ చేయడం జరిగిందని అంతలో ఎన్నికలు కోడు రాగానే పంపిణీ కార్యక్రమం పంపిణీ కార్యక్రమం ఆపేయడం జరిగిందని ఇప్పుడు మిగిలిన మహిళా సభ్యులందరికీ చీరలను పంపిణీ చేస్తున్నామని. ఇవే కాకుండా ఇంకా కావాల్సి ఉంటే చీరలను పంపిస్తామని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజు పటేల్ , ఉప సర్పంచ్ గాలి రాజుయాదవ్, వార్డ్ మెంబెర్స్ పడాల సరితా, మద్దూరి మమతా, దయ్యాల సునీత అధ్యక్షురాలు ఆలేటి స్వప్న నాయకులు కావటి రాజు యాదవ్ దయ్యాల తిరుపతి మద్దూరి గంగయ్య తదితరులు పాల్గొన్నారు

## బీసీ సంఘం యువతఅధ్యక్షుడుగా రాజకుమార్



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 30 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం యువత అధ్యక్షుడుగా తమ్మాడ బోయిన రాజ్ కుమార్ ను నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ రాజకుమార్ చాలా కాలంగా బీసీ స వ ం స్ య ల ె ప్ప పోరాడుతున్నరాని అందుకే ఆయనకు పెద్దపల్లి జిల్లా యూత్ భాద్యతలు అప్పగించినట్టు రాష్ట్ర అధ్యక్షుడు ప్రకటించారు. అయితే ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా లో బీసీ కులాల బలం పెరిగిందని మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో అధిక స్థానాలు బీసీలు కైవసం చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. తనకు బీసీ యూత్ లీడర్ గా బాధ్యతలు ఇచ్చిన నరేందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్ ఐ జీ ప్లాట్ ధరలు తగ్గించాలి ..

• సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

ఖమ్మం నగరం శ్రీరాం హిల్స్ లోని ఎల్ ఐజి ప్లాట్ కొనుగోలు ధర 11 లక్షల నుంచి 6 లక్షలకు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా సబ్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ మొత్తం 126 ప్లాట్లను కొనుగోలుకు హౌసింగ్ బోర్డు నోటిఫికేషన్ ఇచ్చింది అని వెంటనే సవరణలు చేసి మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వుండే విధంగా మరో నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్లాట్ ధర 11.25 లక్షలుగా ధర నిర్ణయం చేశారు. అని కానీ ఇంత ధర పెట్టి పేదలు, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసే పరిస్థితి లేదు అని తెలిపారు. అర్హులైన లబ్దిదారులకు ఇవి దక్కాలంటే వెంటనే ధర తగ్గించి కనీసం 6 లక్షలు ధర నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ఖమ్మం జిల్లా కలెక్టర్, మంత్రి, హౌసింగ్ అధికారులు ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల 10 వ తేదీ జరిగే లాటరీ కార్యక్రమాన్ని అడ్డుకుంటాం అని వై విక్రమ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులుఎం ఏ జబ్బర్, ఎస్ కె మీరా సాహిబ్, ఉపేంద్ర, సిహెచ్ భద్రం తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోశాలకు గ్రాసం అందజేత



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 వైరా (అక్షరం న్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ పుట్టినరోజు పురస్కరించుకొని ముక్కోటి ఏకాదశి నాడు భగవాన్ శ్రీ సత్య సాయిబాబా గోశాలకు గోశాల గోవులకు గో గ్రాసం వరిగడ్డిని, 30వేల రూపాయలతో దాతలు చింత నిప్పు వెంకటయ్య గోకుల వేదమూర్తి కస్తూరి దంపతులు కొణతాలపల్లి సుబ్బారావు సుజిత్ మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వేద పండితులు ముక్కోటి ఏకాదశి నాడు వేదమంత్రోచ్చారణతో ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో కన్యధారి శ్రీనివాసరావు కన్యదారి హనుమాయమ్మ దంపతులు వేద పండితులు దుబ్బాకుల కుమార శర్మ రాధిక కామేశ్వరి దంపతులు పాల్గొన్నారు.

## చిరంజీవి కామెడీ టైమింగ్‌ను చూస్తారు

**'మన శంకరవరప్రసాద్ గారు' పై అనిల్ రావిపూడి**




ఈ సంక్రాంతికి రానున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ఆడియన్స్‌ను కచ్చితంగా అలరిస్తాడని దర్శకుడు అనిల్ రావిపూడి భరోసాగా ఉన్నారు. ఆయన దర్శకత్వంలో చిరంజీవి హీరోగా తెరకెక్కుతోన్న చిత్రమిది. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా మూడో పాటను రిలీజ్ చేయనున్నారు. గుంటూరులో ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో అనిల్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చిరంజీవిలో ఉన్న కామెడీ టైమింగ్ మరోసారి తెరపై చూస్తారు. ఆయన ఈ చిత్రం కోసం ఎంతో శ్రమపడి లుక్ మార్చుకున్నారు. చూసినవారంతా చరణ్‌కు తమ్ముడా అని అడుగుతున్నారు. ఈ సినిమాకు ఆయన లుక్ అలా రావడం నా అదృష్టం. ఇండస్ట్రీకి చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున నాలుగు మూలస్తంభాలు. వీరిలో ఏ ఇద్దరు కలిసి నటించినా అది గొప్పగా ఉంటుంది. 'మన శంకరవరప్రసాద్ గారు'లో వెంకటేశ్, చిరంజీవి కలిసి సందడి చేస్తారు' అని చెప్పారు. సంక్రాంతి అంటేనే సినిమాల పండగ. ఈసారి 'రాజాసాబ్'తో సందడి మొదలవుతుంది.

దానికోసం నేను కూడా ఎదురుచూస్తున్నా. వాళ్లు ప్రారంభించిన పండగ సందడిని మేం కొనసాగిస్తాం.సినిమాను ఆదరించాలా, లేదా అనేది ప్రేక్షకుల చేతుల్లోనే ఉంటుంది. రివ్యూలు వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే. వాళ్లను నేను ఎప్పుడూ తప్పు పట్టను. ప్రేక్షకులను అలరించడమే నా లక్ష్యం. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఫ్యాన్ వార్‌లు సాధారణం అయ్యాయి. ఏ హీరో సినిమా విడుదలైనా అవి జరుగుతూనే ఉంటాయి. అందుకే ట్రోల్ చేస్తుంటారు. వాటికి మనం స్పందించకుండా ఉంటే బాగుంటుంది. ఒకప్పుడు మనం అందరి చిత్రాలను ఆదరించాం. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. సోషల్ మీడియా వాడకం ఎక్కువయ్యాక ఈ ట్రోలింగ్ ఎక్కువైంది. పెద్ద హీరోల తర్వాతే మేము' అని అనడం ప్రభాస్ గొప్పతనానికి నిదర్శనం. అలా ఆలోచిస్తారు కాబట్టే ఆయన ఈరోజు పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు. మేమందరం 'రాజాసాబ్'ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం.

# వణుకుతున్న తెలంగాణ.. ముసురుతున్న రోగాలు!

• రాష్ట్రంలో దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
• వాతావరణ మార్పులతో స్వైర విహారం చేస్తున్న వైరస్‌లు
• జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్న ప్రజలు
• మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి ఉంటుందన్న వాతావరణశాఖ
• జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్య నిపుణులు



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 30(అక్షరం న్యూస్)

తెలంగాణను చలిపులి వణికిస్తోంది. భానుడి భగభగలు మాయమై.. ఎముకలు కొరికే చలి పంజా విసురుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో 'చలి జ్వరం' ఇంటింటినీ పలకరిస్తోంది. వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన ఈ మార్పులతో వైరస్‌లు స్వైరవిహారం చేస్తున్నాయి. ఫలితంగా ప్రతి ఇంటా జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పుల బాధితులు కనిపిస్తున్నారు. రానున్న మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.సాధారణంగా మన శరీర ఉష్ణోగ్రతను మెదడులోని 'హైపోథాలమస్' గ్రంధి నియంత్రిస్తుంది. అయితే, బయట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తక్కువకు పడిపోతే శరీరంలోని ఉష్ణ నియంత్రణ వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో పలుచోట్ల ఉష్ణోగ్రతలు 5 నుంచి 13 డిగ్రీల మధ్యే రికార్డవుతుండటంతో బాడీ మెకానిజం దెబ్బతినే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల రక్తనాళాలు కుంచించుకుపోయి బీపీ పెరగడం, తద్వారా గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.చలి నుంచి ఉపశమనం కోసం 'రెండు పెగ్గులు' వేయడం పరిష్కారం కాదని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. మద్యం తాగేటప్పుడు రక్తనాళాలు వ్యాకోచించి శరీరానికి తాత్కాలికంగా వెచ్చదనం లభించినప్పటికీ, ఆ తర్వాత ఉష్ణోగ్రతలు అకస్మాత్తుగా పడిపోతే, అది 'హైపోథెర్మియా' వంటి ప్రాణాంతక స్థితికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. రోజంతా గోరువెచ్చని నీటినే తాగాలని, ఇది గొంతు సమస్యలను దూరం చేయడమే కాకుండా శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచుతుందని చెబుతున్నారు.బయటకు వెళ్లేటప్పుడు స్వెట్టర్లు, మఫ్లర్లు, గ్లౌజులు తప్పనిసరిగా ఉపయోగించాలని, ముఖ్యంగా ముక్కు, చెవుల ద్వారా చలి గాలి లోపలికి వెళ్లకుండా జాగ్రత్త పడాలని పేర్కొన్నారు. శ్వాసకోశ సమస్యలున్న వారు రోజుకు రెండుసార్లు ఆవిరి పడితే ఊపిరితిత్తులకు ఉపశమనం లభిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి తాజా ఆకుకూరలు, పండ్లు, ప్రోటీన్లతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, ఆస్తమా రోగులు ఈ సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, తెల్లవారుజామున, అర్ధరాత్రి వేళల్లో ప్రయాణాలు మానుకోవడం ఉత్తమమని, చలి తీవ్రత పెరిగే కొద్దీ బ్యాక్టీరియా విజృంభణ కూడా పెరుగుతుంది కాబట్టి స్వల్ప లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు.

## నూతన సంవత్సర వేడుకలు

# శాంతియుతంగా, జరుపుకోవాలని ఎస్సై దికొండ రమేష్



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 30

(అక్షరం న్యూస్) పోత్కాపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా నూతన సంవత్సరం వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూనూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండలంలో శాంతి భద్రతలు భంగం కలగకుండా ఉండేందుకు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ క్రింది నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అలా మద్యం సేవించి వాహనాలు నడిపిన ఎడల వాహనాన్ని చీల్చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని కనగర్తి పులనూరు గుంపుల ఓదెలా పొత్కపల్లి గ్రామాలలో చెక్పోస్టులు పెట్టి స్పెషల్ టీం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయడం జరుగుతుందని ఎప్పటికప్పుడు పోలీసులు నిఘ ఉంటుందని అన్నారు యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో మిత్రులతో కలిసి ఆనందంగా బాధ్యతాయుతంగా జరుపుకోవాలని అన్నారు పిల్లలు పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇంట్లోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు నూతన సంవత్సరం వేడుకలు అదృష్ట డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి పోలీస్ యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండి నిరంతరం తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడ నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని పేర్కొన్నారు సంబరాల పేరుతో డిజెలు నిషేధమని ఎవరైనా అలాంటి కార్యక్రమం చేపడితే చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ నూతన సంవత్సరం వేడుకలను ఆనందంగా కడుక్కోవాలి అని సూచించారు

# జీవో 252లో కొన్ని సవరణలు చేయండి..

• మంత్రి పొంగులేటికి
• టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థన..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది.మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవో లో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు.గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు.ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు.వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.

### టీయూడబ్ల్యూజే సూచనలను పరిశీలిస్తాం.

జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాలు శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.



## తల్లాడలో ఘనంగా జరిగిన క్రిస్టియన్ సోదరుల ప్రేమ విందు ...

- సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పలు సంఘాల క్రిస్టియన్ పెద్దలు.
- ప్రజా ప్రతినిధులకు,పాస్టర్ పెద్దలకు ఘన సన్మానాలు.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

తల్లాడ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం సర్వమతాలను సమదృష్టితో చూడాలన్న సంకల్పంతో క్రిస్టమస్ సందర్భంగా క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు స్థానిక సంఘ పెద్దలతో ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నూతనంగా నిర్మించబడుతున్న అంబేద్కర్ భవన్ లో మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు,వివిధ గ్రామాల క్రిస్టియన్ సోదరీ,సోదరీమణులు పాల్గొన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తు చూపిన ప్రేమను అనుసరించాలని సూచించారు. అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ( ఆర్ ఐ) క్రిస్టియన్ ప్రముఖులతో కలిసి కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంపిణీ చేసి అనంతరం ప్రభుత్వం చేత అందించబడుతున్న క్రిస్టమస్ ప్రేమ విందును ప్రతి ఒక్కరు స్వీకరించారు. అనంతరం పలువురుకు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆర్గనైజేషన్ (ఎన్. సీ. సీ,టి సి, ఏఐసీసీ) క్రిస్టియన్ నాయకులు మేకల ప్రసాదరావు, సంఘసాని శ్రీనివాస్,కె. కెనడి రాజు,ఐ. శ్రీనివాసరావు,కె.వి ఇశ్రాయేలు,టి.సాల్మన్ రాజ్, జి.బాబురావు, ఎం.ఇజ్రాయిల్. మండల కాంగ్రెస్ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జి.వి.ఆర్, ఆర్.ఐ,టిడిపి నాయకులు ధూపాటి భద్రరాజు, సరికొండ శ్రీనివాసరాజు, క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు విశ్వాసులు తదితరులు అధికంగా పాల్గొన్నారు.

## బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ మూవీపై చైనా అక్కసు




బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. ఇటీవల సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. తెలంగాణకు చెందిన కర్నల్ బిక్కుమళ్ల సంతోష్‌బాబుతో పాటు 20 మంది మన సైనికులు వీరమరణం పొందారు. ఇదే ఈ కథకు మూలంగా తెలుస్తోంది. అయితే, దీనిపై తాజాగా చైనా అధికారిక మీడియా 'గ్లోబల్ టైమ్స్' అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరుపారేసుకుంది. ఈ మేరకు తమ సంపాదకీయంలో భారత సినిమాపై తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. గల్వాన్‌లో ఘర్షణలకు భారత బలగాలే కారణమంటూ తమ దేశాన్ని సమర్థించుకునే ప్రయత్నం చేసింది. భారత దళాలు అక్రమంగా తమ భూభాగంలోకి చొరబడి.. చైనా సైనికులపై దాడి చేశాయంటూ అసత్యాలు వల్లెవేసింది. తమ దేశానికి చెడ్డపేరు తెచ్చేందుకు భారత్ వాస్తవాలను వక్రీకరించి అంతర్జాతీయ సమాజాన్ని తప్పుదోవ పట్టించిందంటూ బూటకపు వ్యాఖ్యలు చేసింది. చైనా సార్వభౌమ భూభాగాన్ని రక్షించుకోవాలనే మా సైన్యం దృఢ సంకల్పాన్ని ఈ చిత్రం కదిలించలేదు అంటూ చైనా సైనిక నిపుణుడు సాంగ్ జాంగ్‌పింగ్ వ్యాఖ్యలను ఈ కథనంలో గ్లోబల్ టైమ్స్ ప్రస్తావించింది. ఐదేళ్ల క్రితం 2020 జూన్‌లో భారత్-చైనా సరిహద్దుల్లోని గల్వాన్ ప్రాంతంలో ఇరు దేశాల సైనికుల మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. భారత జవాన్లపై చైనా సైన్యం మెరుపుదాడికి దిగడంతో మన దళాలు ప్రతిదాడి చేశాయి. ఈ వీరోచిత పోరాటంలో తెలంగాణకు చెందిన కర్నల్ బిక్కుమళ్ల సంతోష్‌బాబుతో పాటు 20 మంది మన సైనికులు వీరమరణం పొందారు. చైనా వైపు కూడా ప్రాణనష్టం ఉన్నప్పటికీ.. దానిపై బీజింగ్ స్పష్టతనివ్వలేదు. ఈ ఘర్షణలను ఆధారంగా చేసుకునే 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో సల్మాన్ ఖాన్.. కర్నల్ సంతోష్‌బాబుగా నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. చావుకి భయపడడం ఎందుకు? అది అనివార్యం', 'సైనికులారా గుర్తుంచుకోండి.. మీకు గాయమైతే దాన్ని పతకంలా భావించండి. మృత్యువు ఎదురైతే వందనం చేసి 'ఈరోజు కాదు.. బహుశా మరోసారి' అని చెప్పండి అంటూ టీజర్‌లో సల్మాన్ చెప్పిన సంభాషణలు ఆకట్టుకున్నాయి.

# అధికార కాంగ్రెస్ వైఫల్యాలే మన అస్త్రాలు...





- ఖమ్మం కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరాలి.
- కార్యకర్తలే నా బలం.. ఎన్నికల్లో సత్తా చాటండి..
- అభివృద్ధి నినాదంతో జనంలోకి వెళ్దాం..
- విజయం సాధిద్దాం.
- బీజేపీ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబరు 30 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీని తిరుగులేని శక్తిగా మార్చడమే లక్ష్యంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్పొరేషన్ ముఖ్య నాయకుల సమావేశం నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర నాయకులు, నల్గొండ జిల్లా ఇంచార్జ్ సన్నీ ఉదయ ప్రతాప్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు నాయకుల్లో, కార్యకర్తల్లోని పోరాట పటిమను తట్టిలేపుతూ ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు. రానున్న ఎన్నికలు పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కాషాయ జెండాను రెపరెపలాడించడమే ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, కార్యకర్తలు తమ సత్తా ఏంటో చూపే సమయం ఆసన్నమైందని కార్యకర్తలను ఉత్తేజపరిచారు. పార్టీ విజయంలో కార్యకర్తలదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. కార్యకర్తలు కేవలం పార్టీ జెండా మోసేవారు మాత్రమే కాదని, వారు పార్టీకి వెన్నెముక వంటివారని గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కీలక భూమిక పోషించి, వ్యూహాత్మకంగా వ్యవహరించి విజయాన్ని కైవసం చేసుకోవాలని కోరారు. బూత్ స్థాయి నుంచే పార్టీని పటిష్టం చేసుకోవాలని, ప్రతి ఓటరును కలిసి బీజేపీ ఆవశ్యకతను వివరించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్లదీస్తోందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని, కాంగ్రెస్ మోసపూరిత విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను, వారి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో బీజేపీ కార్యకర్తలు ముందుండాలని సూచించారు. కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలను, అసమర్థ పాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారిని చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత మనపై ఉందని కార్యకర్తలకు హితబోధ చేశారు. అదే సమయంలో, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కొనియాడారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి యజ్ఞాన్ని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అవినీతి లేని పాలన, అభివృద్ధి బాటలో పయనిస్తున్న భారతీయ జనతా పార్టీ మాత్రమే దేశానికి, రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఖమ్మం నగరాభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు వివరించి, అభివృద్ధి నినాదంతో ఎన్నికల క్షేత్రంలోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ, రానున్న రోజుల్లో ఖమ్మం కార్పొరేషన్‌లో బీజేపీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయకులు మందడపు సుబ్బారావు, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, గంట్యాల విద్యాసాగర్, ఒక్క లంక సుబ్రహ్మణ్యం, సుదర్శన్ మిశ్రా, వీరల్లి రాజేష్ గుప్త, రజినీ రెడ్డి,అనిత, జ్వాల నరసింహారావు, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మండలంలో కోదండ రామాలయాల్లో

# ముక్కోటిఏకాదశి పర్వదినం వేడుకలు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 30 /వైరా (అక్షరం న్యూస్)

భక్తులకు ఉత్తర ద్వారా దర్శన ప్రాప్తి వైరా మండలంలో పులిగొట్ట లక్ష్మీనరసింహస్వామి గొల్లపూడి రామాలయం గొల్లినపాడు గరికపాడు పాలడుగు తాటిపూడి గొల్లపూడి వైరా శ్రీ కోదండ రామాలయంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం దాసాంజనేయ స్వామి దేవాలయం నందు ముక్కోటి ఏకాదశి





సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర పూజలు ఉదయం నాలుగున్నర గంటలకు విశేష పుణ్యప్రద వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కనువిందు చేసింది వైకుంఠనాథుడు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి పవళించిన రీతిగా శ్రీ శేష పాన్పుపై మరియు గరుడ వాహనం కొలువై ఉత్తర ద్వారాన్ని దర్శించుకుని పుణ్య ప్రాప్తి చెందారు తెల్లవారుజాము నుండి భక్తులు బారులు తీరారు. అత్యంత పవిత్రమైన పర్వదినంగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు దివ్య కృపతో ఆరోగ్యం శాంతి సుఖ సమృద్ధులు ప్రసాదించాలని భక్తులు మనస్ఫూర్తిగా దర్శించుకున్నారు. ఆలయ పూజారి సతీష్ కుమార్ చార్యులు విశిష్టత వివరిస్తూ మార్గశిర శుద్ధ పక్షంలో వచ్చే ఈ ఏకాదశి హరి ఏకాదశి మోక్ష ఏకాదశి సౌఖ్య ఏకాదశి ని వ్యవహరిస్తారు. శ్రీమన్నారాయణకు సూర్యుడి కుడి కన్ను చంద్రుడు ఎడమ కన్ను నేత్రాలు వేరైనా దృష్టి ఒకటేనని సూర్యచంద్రాదులు వేరువేరుగా గోచరవుతున్న సమగ్రంగా కాంతి ఒక్కటేనని విరాట స్వరూపుడైన విష్ణు ఎన్నో రూపాల్లో వ్యక్తం అవుతున్న భగవత్ చైతన్యం ఈశ్వర తత్వం ఒకటేనని వివరించారు. అందుకే ఈ ఏకాదశిని భగవదలోకి దినోత్సవం అని మోక్ష ఏకాదశి అని పేర్కొంటారు. ఈ మార్గశిర ఏకాదశి నాడే అర్జునునికి శ్రీకృష్ణుడు కురుక్షేత్రంలో విశ్వరూప సందర్శిన భాగ్యాన్ని కల్పించి గీత బోధ చేశాడని తెలిపారు. అనంతరం భక్తులు దేవాలయాల్లో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా అన్ని దేవాలయాల్లో సకల ఏర్పాటు చేశారు శ్రీ కోదండ రామాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించార

## రాజాసాబ్ పెద్ద మనసు

### రిద్ధికి చీర బహుకరించిన ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, రిద్ధి కుమార్ హీరోయిన్‌గా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' పై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లు, అప్‌డేట్స్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి. ఈ క్రమంలో రీసెంట్‌గా హైదరాబాద్‌లో జరిగిన 'ది రాజా సాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్లో హీరోయిన్ రిద్ధి కుమార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కో హీరోయిన్లు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తో కలిసి సందడి చేసిన రిద్ధి, వేదికపై మాట్లాడుతూ తాను కట్టుకున్న చీరను ప్రభాస్ గిఫ్ట్‌గా ఇచ్చారని చెప్పడంతో ఒక్కసారిగా హాల్ మొత్తం ఈలలు, చప్పట్లతో మార్మోగిపోయింది. ఈ విషయం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ కావడంతో నెటిజన్లు తెగ చర్చించుకున్నారు. 'ప్రభాస్ భోజనాలే కాదు? చీరలు కూడా గిఫ్ట్ ఇస్తారా?', 'రిద్ధి అంత స్పెషల్ ఏంటి?' అంటూ సరదా కామెంట్లు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో రిద్ధి కుమార్ ఆ చీర వెనుక ఉన్న కథను వివరించారు. రిద్ధి మాట్లాడుతూ? దీపావళి తర్వాత 'రాజా సాబ్' సెట్స్‌లో ఫస్ట్ టైమ్ అడుగుపెట్టాను. అది అక్టోబర్ 23. అదే రోజు ప్రభాస్ గారి బర్త్ డే. ఆయన అక్కడే ఉన్నారు. నేను ఆయనకు గిఫ్ట్ ఇవ్వాలని అనుకున్నాను. రెండు రోజుల తర్వాత దీపావళి పార్టీ జరిగింది. ఆ సమయంలో మారుతి సర్ 'ప్రభాస్ మీతో మాట్లాడతారు' అన్నారు. అలా తొలిసారి ఆయనతో ఫోన్‌లో మాట్లాడాను' అని తెలిపారు. ఆ కాల్ సమయంలో నేను ముంబైలో ఉన్నాను. బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వాలనుకుంటున్నానని చెప్పాను. ఆయన ఓకే అన్నారు. అదే సమయంలో నాకు కూడా దీపావళి గిఫ్ట్ ఉందని చెప్పారు. సెట్స్‌కు వెళ్లేటప్పుడు నేను కర్ణుడి కథ ఆధారంగా శివాజీ సావంత్ రాసిన 'మృత్యుంజయ్' పుస్తకాన్ని గిఫ్ట్‌గా తీసుకెళ్లాను అని రిద్ధి వెల్లడించారు. కర్ణుడి నేచర్, ప్రభాస్ గారి నేచర్ చాలా సిమిలర్‌గా అనిపిస్తాయి. ప్రభాస్ అంటే రాజులాంటి వ్యక్తి. నేను బుక్ ఇచ్చినప్పుడు ఆయన సర్ప్రైజ్ అయ్యారు. ఆ తర్వాత 'కల్కి' సినిమా చూసినప్పుడు ఆ సింక్ నాకు ఇంకా బాగా అర్థమైంది. ఆ తర్వాత ప్రభాస్ గారు నాకు చీర గిఫ్ట్ ఇచ్చారు. అది చాలా లవ్లీగా ఉంది. మూడేళ్ల పాటు దాచిపెట్టుకున్నాను. ఇప్పుడు 'రాజా సాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అదే చీర కట్టుకున్నాను' అని చెప్పుకొచ్చారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609